


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 313, పేజీలు - 08
శనివారం, మే 2, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD





# బండ్లగూడ భూ 'కుంభకోణం'

## ( వెనక్కి తగ్గిన ఫిర్యాదుదారుడు.. నిమ్మకు నీరెత్తిన అధికారులు!)



- 800 కోట్ల ప్రభుత్వ భూమి కేసులో అనూహ్య మలుపు
- ప్రలోభాలకు లొంగి కేసు (ఎఫ్ ఐ ఆర్ నెంబర్. 1821/2022) ఉపసంహరించుకున్న పోషం శంకర్?
- ప్రజా ఆస్తి హరించుకుపోతుంటే దర్యాప్తు అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?
- ప్రభుత్వ ఆస్తిని రికవరీ చేసుకోవాలని సామాజిక కార్యకర్త బాబా గౌడ్





FIRST INFORMATION REPORT
Sri Chakra Developers & Constructions
RANGA REDDY
TELANGANA

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బండ్లగూడ భూ కుంభకోణం కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ?800 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడతానని, అక్రమార్కుల జాతకాలు బయటపెడతానని ప్రకటించిన సామాజిక కార్యకర్త పోషం శంకర్ గౌడ్, ఇప్పుడు అనూహ్యంగా తన పోరాటం నుండి వెనక్కి తగ్గినట్లు విశ్వసనీయ సమాచారం. నిందితులు ఆఫర్ చేసిన భారీ ప్రలోభాలకు లొంగి, ఆయన 2022లో ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన కేసును ఉపసంహరించుకున్నారనే వార్తలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

### లొంగిపోయిన 'పోరాటం'.. ప్రశ్నిస్తున్న సమాజం!

గతంలో అక్రమార్కుల బెదిరింపులకు భయపడనని, వారి ఆఫర్లను తిరస్కరించానని చెప్పిన శంకర్ గౌడ్, 2022లో ఏ కారణంతో కేసు ఉపసంహరణకు మొగ్గు చూపారు? వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాన్ని తాకట్టు పెట్టారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అయితే, ఇక్కడ ప్రధానాంశం శంకర్ గౌడ్ నిర్ణయం మాత్రమే కాదు.. కళ్లు మూసుకున్న దర్యాప్తు యంత్రాంగం వైఖరి కూడా!

### అధికారుల తీరుపై 'పబ్లిక్ ఇంటరెస్ట్' ప్రశ్నలు

ఒక క్రిమినల్ కేసులో, ముఖ్యంగా వందల కోట్ల ప్రభుత్వ భూమికి సంబంధించిన వ్యవహారంలో ఫిర్యాదుదారుడు వెనక్కి తగ్గినంత మాత్రాన కేసు క్లోజ్ అవుతుందా?

1. ప్రజా ప్రయోజనం : ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ కాదు. ?800 కోట్ల ప్రభుత్వ ఆస్తికి సంబంధించిన విషయం. ఇందులో భారీ ఎత్తున ప్రజల ప్రయోజనం ముడిపడి ఉంది.
2. పోలీసుల బాధ్యత: ఫిర్యాదుదారుడు రాజీ పడినా, జరిగిన నేరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగింది కాబట్టి, దర్యాప్తు అధికారులు 'సుమోటో'గా కేసును ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు?
3. ముందస్తు కుట్ర: నకిలీ విల్లులు, ఫోర్జరీ సంతకాలు, తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించడం వంటివి తీవ్రమైన నేరాలు. వీటిపై పక్కా ఆధారాలు ఉన్నా, అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారు?

ఒక సామాజిక కార్యకర్త ప్రలోభాలకు లొంగిపోవచ్చు, కానీ చట్టాన్ని రక్షించాల్సిన అధికారులు కూడా అదే బాటలో నడుస్తున్నారా? కోట్ల విలువైన సర్కారు భూమి అన్యాక్రాంతం అవుతుంటే 'ఫిర్యాదుదారుడు కేసు విరమించుకున్నాడు' అనే సాకుతో దర్యాప్తును అటకెక్కించడం ఎంతవరకు సమంజసం?

### కుట్ర నేపథ్యం:

ఉప్పల్ మండలం బండ్లగూడ సర్వే నంబర్ 36 లోని 74 ఎకరాల 23 గుంటల ప్రభుత్వ భూమిపై మాఫియా కన్ను పడింది.
ఫోర్జరీ: చనిపోయిన వారి పేరుతో నకిలీ విల్లులు సృష్టించి ఏ-1 శివప్రసాద్ భూమిని తన పేరు మీదకు మార్చుకున్నాడు.
అక్రమ ప్రాజెక్టు: "పల్లవి గార్డెనియా" పేరుతో నకిలీ డోర్ నంబర్లను సృష్టించి అపార్ట్‌మెంట్ ప్రాజెక్టును మొదలుపెట్టారు.

### బోనులో ఉన్న నిందితులు:

ఈ కేసులో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ ఎఫ్ఐఆర్ నెం : 1821/2022 కింద వేజండ్ల శివప్రసాద్, శ్రీ చక్ర డెవలపర్స్, దేపా భాస్కర్ రెడ్డి సహా 14 మందిపై సెక్షన్ 409, 420, 468, 471 వంటి కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.
నిందితుల వివరాలు (ఏ1 నుండి ఏ14):
ఏ1: వేజండ్ల శివప్రసాద్ (66), హయత్ నగర్. (ఫోర్జరీ విల్లు, మరణ ధ్రువీకరణ పత్రాల సృష్టికర్త).
ఏ2: శ్రీ చక్ర డెవలపర్స్ & కన్స్ట్రక్షన్స్, ఎల్బీనగర్.
ఏ3: గొల్లూరు శ్రీధర్ కుమార్.
ఏ4: గాట్ల రవీంద్ర.
ఏ5: శ్రీ కీర్తి కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్.
ఏ6: దేపా భాస్కర్ రెడ్డి - కుంభకోణానికి ప్రధాన సూత్రధారి.
ఏ7: దేపా సురేఖ.
ఏ8: సి.హెచ్. శ్రీ ప్రియ.
ఏ9: ఎం. శివరామ్ రెడ్డి.
ఏ10: మెసర్స్ పల్లవి డెవలపర్స్.
ఏ11: నుచ్చు వీరేశం యాదవ్.
ఏ12: నుచ్చు విష్ణువర్ధన్ యాదవ్.
ఏ13: నుచ్చు రుక్మిణి.
ఏ14:ఎస్. పల్లవి.

### నేర పూరిత కుట్ర - అక్రమ సామ్రాజ్యం:

- బండ్లగూడ సర్వే నంబర్ 36 లోని ప్రభుత్వ భూమిలో 10 ఎకరాలను (రాఎ.చీశీ. 36/5) రాచకొండ కనకయ్య అనే వ్యక్తికి కేటాయించినట్లు రికార్డులు సృష్టించారు.
- కనకయ్య మరణించకముందే ఆయన పేరుతో నకిలీ విల్లు (వీల్ డిడ్) మరియు ఫోర్జరీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు.
- జీహెచ్ఎంసీ అధికారుల అండతో ఖాళీ భూమిలో ఇళ్లు ఉన్నట్లుగా నకిలీ డోర్ నంబర్లు సృష్టించి, భవన నిర్మాణ అనుమతులు పొందారు.
- పల్లవి గార్డెనియా పేరుతో అపార్ట్‌మెంట్ ప్రాజెక్టును నిర్మిస్తూ అమాయక కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్తులు ఎవరికీ అలుసు కాకూడదు. ఒక వ్యక్తి రాజీ పడితే వ్యవస్థ మొత్తం లొంగిపోవాలా? రాచకొండ పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి దర్యాప్తును ముమ్మరం చేయాలి. పల్లవి గార్డెనియా వంటి వివాదాస్పద వెంచర్లలో పెట్టుబడి పెట్టే ముందు ప్రజలు జాగ్రత్త వహించాలి. ఒకవేళ మోసపోయి ఉంటే, చట్టబద్ధంగా ఫిర్యాదు చేసి సొమ్మును రికవరీ చేసుకోవాలని సామాజిక కార్యకర్త బాబా గౌడ్ సూచిస్తున్నారు.

### ఈ ఉదంతానికి అప్పటి ఆర్డీవో లచ్చిరెడ్డే ప్రత్యక్ష కారకుడు - బాబా గౌడ్



"రికార్డులు లేవు.. సాక్ష్యాలు లేవు.. రాచకొండ కనకయ్య అసలు స్వాతంత్ర్య సమరయోధుడే కాదని రెవెన్యూ శాఖ తేల్చి చెప్పింది. దర్యాప్తు సంస్థల విచారణలోనూ ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. కొంతమంది స్వార్థపరులు, అవినీతి అధికారులు అల్లిన కట్టుకథలు ఇప్పుడు సాక్ష్యాధారాలతో సహా బయటపడ్డాయి. ముఖ్యంగా, అప్పటి కీసర ఆర్డీవో లచ్చిరెడ్డి, అప్పటి జిల్లా కలెక్టర్ ఎం.వి. రెడ్డికి తప్పుడు నివేదికను పంపారు (నివేదిక సంఖ్య: లెటర్ నెంబర్. బి/651/2018, తేదీ 12-07-2018). అక్రమార్కులు విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి లచ్చిరెడ్డి ఇచ్చిన ఆ తప్పుడు నివేదిక వల్లే, వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అక్రమార్కుల పరమైంది. ఈ ఉదంతానికి అప్పటి ఆర్డీవో లచ్చిరెడ్డే ప్రత్యక్ష కారకుడని సామాజిక కార్యకర్త పట్నం బాబా గౌడ్ అన్నారు. ?అదే లచ్చిరెడ్డి ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వందల కోట్ల భూమిని అక్రమార్కులకు అప్పజెప్పిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక అవినీతి అధికారి, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా ఏ విధంగా కొనసాగుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నైతిక విలువలు ఉంటే, తనపై వచ్చిన ఆరోపణలు రుజువైన నేపథ్యంలో ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఉద్యోగ వర్గాల నుండి డిమాండ్ వినిపిస్తోంది. వాస్తవాలు ఇలా ఉంటే, తనపై వస్తున్న విమర్శలను 'ఫేక్' అంటూ బుకాయించడం ఆయన దిగజారుడుతనానికి పరాకాష్ఠ. నిజాన్ని ఎంతకాలం తొక్కిపెట్టినా, అది నిప్పులా ఏదో ఒకరోజు బయటకు రాక తప్పదన్నారు సామాజిక కార్యకర్త బాబా గౌడ్.

# ఆర్టీసీ సమస్యలను 100శాతం పరిష్కరిస్తాం

- ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ముఖ్యమంత్రి భేటీ
- ఆర్టీసీలో ఒక్క డ్రైవర్‌ను తొలగించమన్న సీఎం రేవంత్
- సమ్మెకాలానికి వేతనమిస్తాం, కేసులు ఎత్తివేస్తాం
- కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం
- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి హామీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆర్టీసీ మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని కార్మిక సంఘాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై అన్ని సంఘాల నాయకులు సమావేశమై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. పీఆర్సీ అంశాన్ని తాము పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి నివాసంలో శు క్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై ఏవిధంగా ముందుకు పోవాలనే దానిపై సంఘాల నాయకులు సమావేశమై ప్రభుత్వం ఎదుట ఆప్షన్లు ఉంచాలని సూచించారు. ఒకవేళ యూనియన్ల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే ఏ యూనియన్‌కు ఆ యూనియన్ తమ ఆప్షన్లు ఇస్తే కామన్‌గా ఉన్న వాటికి ఆమోదం తెలిపి.. భిన్నాభిప్రాయాలు ఉన్న వాటిపై చర్చిద్దామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### ఆర్టీసీ కార్మికులు బలంగా కోరుకున్నందుకే అధికారంలోకి వచ్చాం

ఆర్టీసీ బకాయిలు తమ హయాంలోని కావని.. కానీ వాటిని చెల్లించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల నిధులను వాడుకుందని సీఎం గుర్తు చేశారు. ఆర్టీసీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి అంతా కలిసిరావాలని, భావోద్వేగాలు, రాజకీయాల ప్రభావాలకు లోనైతే సంస్థకు నష్టం వాటిల్లుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వం వేర్వేరనే భావన తమకెప్పుడూ లేదని అన్నారు. 2006లో జడ్పీటీసీ సభ్యునిగా గెలిచినప్పటి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, అధ్యక్షునిగా ఉన్న సమయంలో ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటాల్లో పాలుపంచుకున్నానని సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. సింగరేణి,

2లో..

# పంజాబ్‌లో ఓ రేంజ్ రాజకీయం

- సీఎం తాగి అసెంబ్లీకి వచ్చారని ఆరోపణలు
- లైవ్‌లో ఆల్కహాల్ టెస్టుకు విపక్షాల డిమాండ్
- ఆరోపణలను కొట్టిపారేసిన ఆప్



**చండీగఢ్ (ప్రశ్న న్యూస్)** పంజాబ్ అసెంబ్లీ వేదికగా శుక్రవారం నాడు ఊహించని హైడ్రామా చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మద్యం మత్తులో సభకు వచ్చారంటూ విపక్ష కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ఆరోపించడమే కాకుండా, ఆయనకు తక్షణమే బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేయడంతో సభ అట్టుడికిపోయింది.

### మద్యం తాగినట్లుగా సీఎం మాన్ ప్రవర్తన

పంజాబ్ శాసనసభలో శుక్రవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రవర్తనపై విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. సీఎం మద్యం సేవించి సభకు వచ్చారని, ఆయనకు తక్షణమే ఆల్కహాల్ టెస్ట్ చేయాలని ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బాజ్వా డిమాండ్ చేయడంతో సభలో గందరగోళం మొదలైంది. మధ్యాహ్న భోజన విరామం తర్వాత సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్, ఆప్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకువెళ్లి పరస్పర నినాదాలతో హోరెత్తించడంతో స్పీకర్ సభను వాయిదా వేయాల్సి వచ్చింది.

### అది ప్రజాస్వామ్య దేవాలయానికి అవమానం

ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బాజ్వా స్పీకర్‌కు రాసిన లేఖలో ముఖ్యమంత్రి ప్రవర్తన తీవ్ర అభ్యంతరకరం గా ఉందని పేర్కొన్నారు. సభలో ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరా లేవనెత్తిన ఆరోపణలకు సమాధానం చెప్పకుండానే ముఖ్యమంత్రి బయటకు వెళ్లిపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. ముఖ్యమంత్రితో సహా సభలో ఉన్న ఎమ్మెల్యేలందరికీ డోప్ టెస్ట్, బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించాలి. ప్రజాస్వామ్య దేవాలయంలో ఇలాంటి ప్రవర్తనను అనుమతిస్తే ప్రజల్లో సభపై ఉన్న గౌరవం పోతుంది అని బాజ్వా హెచ్చరించారు.

### ఫ్లోర్ టెస్ట్ కంటే బ్రీత్ అనలైజర్ టెస్ట్ ముఖ్యం

పంజాబ్ బీజేపీ చీఫ్ సునీల్ జాఖర్ కూడా విపక్షాల

2లో..

# ఆర్టీసీ సమస్యలను 100శాతం పరిష్కరిస్తాం

విద్యుత్ కార్మికులతో పాటు ఆర్టీసీ కార్మికులు బలంగా కోరుకున్నందునే తాము అధికారంలోకి వచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### బహదూర్‌గూడలో 150 ఎకరాల్లో బస్ టెర్మినళ్లు

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో నియామకాలు చేపట్టడంతో పాటు బస్సుల సంఖ్యను పెంచామని, కారుణ్య నియామకాలు చేప్టటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని... నెలా నెలా చెల్లింపులతో ఆర్టీసీ ఆదాయం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. పని భారం పెరిగినా క్షేత్ర స్థాయి సిబ్బంది సహనంతో పని చేస్తుండడంతో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యం కోసం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బస్ టెర్మినళ్లు నిర్మించడానికి ఆర్టీసీకి గాజులరామారంలో వంద ఎకరాలు కేటాయించామని, బహదూర్‌గూడ (శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో)లో 150 ఎకరాలు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆర్టీసీని సమున్నత స్థానంలో నిలపాలనే లక్ష్యంతోనే ఈ టెర్మినళ్ల నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల నుంచి డిమాండ్ లేకపోయినా తామే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### ఆర్టీసీలో డీజిల్‌కు ఏటా రూ.2వేల కోట్లు వ్యయం

ఆర్టీసీలో డీజిల్‌కు ఏటా రూ.2 వేల కోట్లు వ్యయం చేస్తున్నారని.. ఆ వ్యయం తగ్గింపునకే తాము ఈవీల వైపు మొగ్గుచూపుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గించుకోవాలని, దీనికి పక్కా ప్రణాళిక అవసరమని సీఎం అన్నారు. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రో, ఎంఎంటీఎస్‌తో అనుసంధానం చేసి లాస్ట్ మైల్ కనెక్టివిటీకి కృషి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సంస్థను బలోపేతం చేసుకుని నిలబెట్టుకోవడానికి కార్మికులు సహకరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఆర్టీసీలో ఒక్క డ్రైవర్‌ను తొలగించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

### రిటైర్డ్ ఉద్యోగుల చెల్లింపులు రూ.1000 కోట్లకు పెంపు

ఆర్టీసీ కార్మికులు, మేనేజ్‌మెంట్ మధ్య గ్యాప్ రాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. డిపో మేనేజర్లు, ఈడీ, ఎండీ స్థాయి అధికారులు తరచూ కార్మిక సంఘాల నాయకులతో సమావేశమై సుహృద్భావ వాతావరణంలో మాట్లాడుకుంటే సగం సమస్యలు పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో మూడు నెలలకోసారి సమావేశం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అనేక ఇబ్బందులున్నా ఉద్యోగులు, కార్మికులు సమస్యల పరిష్కారానికి తాము పెద్దపీట వేస్తున్నామని సీఎం తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

### ఆర్టీసీ సమస్యలను 100శాతం పరిష్కరిస్తాం

ఆర్టీసీ సమస్యలను 100 శాతం పరిష్కరిస్తామని.. కార్మికులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. చిన్న చిన్న స్పర్ధలతో సంస్థకు నష్టం వాటిల్లే పనులు చేయకూడదని.. సంస్థ మనుగడ సాగిస్తేనే అందరికీ మేలు జరుగుతుందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, ఎమ్మెల్యే లు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కేఆర్ నాగరాజు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఏ.ఆర్.రెడ్డి, థామస్ రెడ్డి (తెలంగాణ మజ్దూర్ యూనియన్) , అశ్వత్థామ రెడ్డి, శంకర్ (తెలంగాణ మజ్దూర్ యూనియన్ (ఠి)) తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్‌లో ఓ రేంజ్ రాజకీయం

డిమాండ్‌కు మద్దతు పలికారు. గురుద్వారాలు లేదా దేవాలయాల్లోకి ఎవరైనా మద్యం సేవించి వెళ్తే అది ఎంత పెద్ద అపరాధమో, అసెంబ్లీలోకి మద్యం మత్తులో రావడం కూడా అంతే పెద్ద నేరం. ఈరోజు ప్రభుత్వం ఫ్లోర్ టెస్ట్ చేయడం కంటే, సభ్యులందరికీ బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేయడం ముఖ్యం. అది చేస్తే అసలు ఫ్లోర్ టెస్ట్ అవసరమే ఉండదు అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని బీజేపీ నేతలు ఆరోపించారు.

### ఆరోపణలను కొట్టిపారేసిన ఆప్

విపక్షాల ఆరోపణలపై అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇవన్నీ నిరాధారమైన, హాస్యాస్పదమైన ఆరోపణలని పంజాబ్ ఆప్ అధ్యక్షుడు, మంత్రి అమన్ అరోరా మండిపడ్డారు. సభలో చర్చను పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై ఇటువంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఒక సున్నితమైన సరిహద్దు రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఇలాంటి వ్యక్తిగత విమర్శలు చేయడం దురదృష్టకరమని ఆప్ నేతలు పేర్కొన్నారు. విపక్షాల ఆందోళనల మధ్యే మాన్ ప్రభుత్వం సభలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. కాగా, డోప్ , బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేయాలన్న విపక్షాల విజ్ఞప్తిని స్పీకర్ తోసిపుచ్చారు.

# పోలీస్ శాఖలో అవినీతిని ఉపేక్షించం

**- డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు**

**- ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సీవీ ఆనంద్.. తాజాగా పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కొత్త డీజీపీ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పురోగతి, మావోయిస్టుల పునరావాస చర్యలు, పోలీస్ శాఖలో ఖాళీల భర్తీ, పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తులో వేగం పెంచినట్లు చెప్పారు. ఇప్పటికే చాలా మంది మావోయిస్టులు లొంగిపోయిన వేళ మిగిలిన నక్సల్స్ కూడా జనజీవన స్రవంతిలో కలిసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుందని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ కేసులో దాదాపు విచారణ పూర్తి కావచ్చిందని ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో త్వరలోనే రెండో ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో హైదరాబాద్ సీపీ, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఉన్నతాధికారులతో కలిసి మరోసారి సమీక్ష నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు డీజీపీ తేల్చి చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలతోపాటు మావోయిస్ట్ నేతలను ఉద్దేశించి డీజీపీ సీవీ ఆనంద్ కీలకమైన సూచనలు చేశారు. ఆపరేషన్ కగార్ గడువు పూర్తి అయిన నేపథ్యంలో ఇంకా అడవుల్లో ఉన్న మావోయిస్ట్ నేతలు ఇప్పటికైనా ఆయుధాలను విడిచిపెట్టి తిరిగి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఇక ఇప్పటికే లొంగిపోయిన మావోయిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని పునరావాస పద్ధతులను రెడీ చేసిందని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులకు పూర్తి స్థాయిలో సాయం అందించేలా ప్రభుత్వంలోని అన్ని శాఖలకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా లొంగిపోయిన మావోయిస్టుల జీవన స్థితిగతులను వారికి ఎదురయ్యే ఇబ్బందులను ప్రతీ 2 నెలలకు ఒకసారి తానే స్వయంగా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని డీజీపీ సీవీ ఆనంద్ హామీ ఇచ్చారు. తెలంగాణలో 1993 నుంచే మావోయిస్టుల పునరావాస విధానం అమలులో ఉందని గుర్తు చేస్తూ దాన్ని ఇప్పుడు మరింత పటిష్టం చేస్తామని తేల్చి చెప్పారు.

# ఆంధ్రా కార్మికుల కోసం లేబర్ అడ్డాలు

**- చంద్రబాబు వినూత్న ఆలోచన**




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కార్మికుల పాత్రను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక లేబర్ అడ్డాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. మే డేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందించారు. ఈ లేబర్ అడ్డాలు కేవలం కార్మికులు వేచి చూసే కేంద్రాలు మాత్రమే కాకుండా, పని లేని రోజుల్లో వారి నైపుణ్యాన్ని పెంచే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు గా మారుతాయని ఆయన స్పష్టం చేశారు. తొలి దశలో అమరావతితో సహా 15 ప్రధాన నగరాల్లో వీటిని నిర్మిస్తామని, కార్మికులకు అత్యాధునిక పనిముట్లతో పాటు ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి పునర్ వైభవం తెచ్చే క్రమంలో కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి కాలపరిమితిని విధించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కృష్ణా జిల్లా ముఖచిత్రాన్ని మార్చే బందరు పోర్టు పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికే పూర్తి చేయాలన్న లక్ష్యంతో శరవేగంగా పనులు సాగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌వే, బీచ్ రోడ్డు విస్తరణ వంటి పనుల ద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విపక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ సీఎం, వైసీపీని గొడ్డలి పార్టీ గా అభివర్ణించారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చివేసిన సంస్కృతి వారిదని, కానీ తమ కూటమి ప్రభుత్వం విధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తోందని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మరోమారు స్పష్టం చేస్తూ, సంక్షేమం కోసం ప్రతీ నెలా రూ.2,721 కోట్ల పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని, ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజల సహకారమే తమకు శ్రీరామరక్ష అని ఆయన వ్యాఖ్యానించారు. విద్యా మరియు పంచాయతీరాజ్ వ్యవస్థల్లో వచ్చిన మార్పులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణల వల్లే పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని ప్రశంసించారు. కార్మికుల పిల్లలు కూడా రేపు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని చెబుతూ, శ్రమశక్తి పురస్కారాలను అందజేసి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేల పనితీరుపై నేరుగా ప్రజల నుంచే ఫీడ్‌బ్యాక్ తీసుకుంటానని చెప్పడం ద్వారా ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనాన్ని పెంచేలా సీఎం గట్టి సంకేతాలిచ్చారు.

# కార్మికుల పోరాటాలు, త్యాగాలకు ప్రతీక మేడే

**సికింద్రాబాద్** కార్మికుల పోరాటాలు, త్యాగాలకు ప్రతీక మేడే అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మోండా డివిజన్, ఓల్డ్ జైల్ ఖానా వద్ద జీహెచ్ఎంసి కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో తలసాని పాల్గొని జెండాను ఎగురవేశారు. ముందుగా కార్మికులతో కలిసి ర్యాలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ నేటికీ చాలా రంగాలలో కార్మికులు తమ హక్కులు, సరైన వేతనం కోసం పోరాడుతున్నారని తెలిపారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా తానున్నాని భరోసనిచ్చారు.

# ఓయూలో బుద్ధ జయంతి

బుద్ధ జయంతిని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజ్ వద్ద బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆర్ట్స్ కాలేజ్ నుండి ఎన్సిసి గేట్ వరకు బుద్ధ పీస్ వాక్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధుడు సూచించిన మార్గంలో నడుస్తూ శాంతిని అందిపుచ్చుకొని ముందుకు నడవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కాలర్స్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## కొనుగోలు కేంద్రంలో

# అదనపు కలెక్టర్ పరిశీలన

**- గంభీరావుపేట,ఎల్లారెడ్డిపేట మండలాల్లోని రైస్ మిల్లుల్లో తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా (మే 01) :** గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు,వసతులు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. అనంతరం గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్,ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ లోని శ్రీ సాయి ఇండస్ట్రీస్ మిల్లులో అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతి ఇతర అంశాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకొని లారీలు పంపాలని సూచించారు. పరిశీలనలో తహసీల్దార్లు మారుతి రెడ్డి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగరం గ్రామ పంచాయతీకి

# ఫ్రీజర్ బాక్స్ బహుకరణ




**ఏటూరునాగరం** ప్రజాసేవలో నిరంతరం ముందుండే ఏటూరునాగరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, కాకులమర్రి ప్రదీప్ రావు మరోసారి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. వారి తాత దివంగత కాకులమర్రి రాఘవరావు జ్ఞాపకార్థం తమ సొంత నిధులతో కొనుగోలు చేసిన డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి బహుకరణగా అందజేశారు. ఏటూరునాగరం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణించినప్పుడు, మృతదేహాన్ని భద్రపరచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ కోసం మంగపేట వంటి సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకోవాల్సి వచ్చేది. వేరే ప్రాంతాల నుండి తెచ్చుకోవడంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ఆలస్యాన్ని చూసి చలించిపోయిన సర్పంచ్ కుటుంబం, స్థానికంగానే ఈ సదుపాయం ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా, తమ సొంత నిధులను వెచ్చించి ఈ ఫ్రీజర్ బాక్స్‌ను కొనుగోలు చేసి పంచాయతీకి అప్పగించారు. దీనివల్ల నిరుపేదలకు, మారుమూల గ్రామ ప్రజలకు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, సమయం కూడా ఆదా అవుతుంది. ఈ సందర్భంలో సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఈ చిన్న సహాయం చేయడం తమ కుటుంబానికి ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు. తమ కుటుంబ పెద్దల స్మారకార్థం ప్రజలకు ఉపయోగపడేలా ఈ బహుకరణ చేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అగ్నిమాపక వాహనాన్ని

# ప్రారంభించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి** లక్కిరెడ్డిపల్లి టౌన్ ఫైర్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక వాహనాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ అగ్నిమాపక వాహనం ద్వారా సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందుతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరింత బలోపేతం అవుతాయని, అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లో అగ్ని ప్రమాదం

**- రెండు ఆటోలో దగ్ధం**

**నారాయణగూడ** నారాయణ గూడ వైఎంసీఏ వద్ద ఉన్న హెచ్ పీ పెట్రోల్ బంక్ లో రెండు ఆటోలు దగ్ధం అయ్యాయి. ఓ ఆటో లో గ్యాస్ ఫిల్ చూస్తుండగా మంటలు...పక్కనే ఉన్న మరో ఆటకు మంటలు వ్యాపించడంతో బంక్ సిబ్బంది అప్రమత్తమైయారు. బంక్ కు మంటలు వ్యాపించకుండా తక్షణ చర్యలు చేపట్టారు. ఘటనలో బంక్ సిబ్బంది ఒకరికి గాయాలు అయ్యాయి. స్థానిక ఆసుపత్రికి తరలించారు.

# బుద్ధ పూర్ణిమ” సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హార్ధిక శుభాకాంక్షలు

**హైదరాబాద్** పవిత్రమైన “బుద్ధ పూర్ణిమ” సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కరుణ, దయ, సహనం, శాంతి మార్గాలను బుద్ధ భగవానుడు మానవాళికి అందించిన అమూల్యమైన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శనం చేస్తున్నాయని అన్నారు. ఈ పవిత్రమైన రోజున మనమందరం సమ్యక్ జీవనం, శాంతి మార్గం ఎంచుకుని ముందుకు నడవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా పరవాడ మండలంలో మేడే ఉత్సవాలు

**పరవాడ** మండల కేంద్రమైన పరవాడలో సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు జెండాను యూనియన్ నాయకులు కే నాయుడు ఆవిష్కరించారు. పరవాడ గ్రామంలో ఆటో యూనియన్ నాయకులు సిఐటియు జెండాను జి శ్రీను ఆవిష్కరించారు. పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్ లో సిఐటియు జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈశ్వరరావు ఆవిష్కరించారు. సబ్ స్టేషన్ జంక్షన్లో సిఐటియు జెండాను కార్మిక నాయకులు వెంకి నాయుడు ఆవిష్కరించారు. అనంతరం పరవాడలో ర్యాలీ నిర్వహించారు. ఎన్టిపిసి ఎదుట సిఐటియు జెండాను ఎన్టీపీసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. వాడ చీపురుపల్లిలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకుడు సన్ని బాబు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఫార్మాసిటీలో ఐఓసీ వద్ద ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కర్రీ పోతున్నాడు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సింహాద్రి జంక్షన్లో సిఐటియు జెండాను నాగప్పరావు ఆవిష్కరించారు. విజయశ్రీ పరిశ్రమ ఎదుట సిఐటియు జెండాను యూనియన్ ప్రధాన కార్యదర్శి టి మల్లేశ్వరరావు ఆవిష్కరించారు. బయో కాన్ ఫార్మా ఎదుట సిఐటియు జెండాను ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ఆవిష్కరించారు. సాలాపు వాని పాలెం ఆటో యూనియన్ జెండాను సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్ వెంకటలక్ష్మి ఆవిష్కరించారు. ఎస్సీ జెడ్ ఎదుట యూనియన్ జెండాను కే శ్రీను ఆవిష్కరించారు. గొర్లివానిపాలెంలో టిట్కో కాలనీలో సిఐటియు జెండాను ఐద్వా జిల్లా జాయింట్ సెక్రటరీటి అన్నపూర్ణ ఆవిష్కరించారు. బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు దేశ పత్రినిపాలెంలో సిఐటియు జెండాను యూనియన్ నాయకులు వివి రమణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు. లంకెలపాలెం జంక్షన్ లో ఘనంగా మేడే ఉత్సవాలు. లంకెలపాలెంలో మరిడిమాంబ వ్యాన్లు యూనియన్, మార్బుల్స్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కే లోకనాథం ఆవిష్కరించారు. లంకెలపాలెం జంక్షన్ లో ఆటో యూనియన్ సిఐటియు జెండాను యూనియన్ నాయకులు రమణ ఆవిష్కరించారు. లంకెలపాలెం జంక్షన్ లో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కే వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, వివో ఏలు, వీఆర్ఏ, ఎన్టిపిసి కాంట్రాక్ట్ వర్కర్స్, ఫార్మా కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సిఐటియు నాయకులు బద్ధపు శ్రీనివాసరావు, ఐద్వ జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, దేవకిషోర్, రమేష్, నాగరాజు, లక్ష్మణ్, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని ఎనిమిది గంటల పని విధానం కొనసాగించేలా పోరాటాలు ఉండాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభలు

## నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

# పకడ్బందీగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్**



**రాజన్న సిరిసిల్ల :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 2 వ తేదీన శనివారం జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 2 వ తేదీన శనివారం నియోజకవర్గ స్థాయి సభల నిర్వహణపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్ వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ శుక్రవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని,దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు. మంత్రి,ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,యువత,రైతులు,వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం,పరిచయం అలాగే సీఎం సందేశం వినిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్న రకం వరికి బోనస్,చేయూత పెన్షన్లు,కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్,ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ,వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరలు,కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు,సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని,లబ్ధిదారుల పేర్లను చదవాలని,లబ్ధిదారుల అభిప్రాయాలు,అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని,భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు,డీఆర్డీఓ గీత,సీపీఓ శ్రీనివాసాచారి,జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల ఉంటే మరింత ఉన్నత విజయాలు




తార్నాక(ప్రశ్న న్యూస్) విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కృషి చేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమని నారాయణ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధిపతి రమాదేవి అన్నారు. తార్నాక నారాయణ పాఠశాల లో పదవ తరగతి లో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విజయోత్సవాలు నిర్వహించి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రమాదేవి, జిఎం గోపాల్ రెడ్డిలు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఈ విజయం జీవిత ప్రయాణంలో మొదటి మెట్టు మాత్రమే అని తెలిపారు. తమ అభిరుచులకు, ఆసక్తులకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా తమ లక్ష్యాలు చేరుకోవాలన్నారు. కృషి పట్టుదల ఉంటే మరింత ఉన్నత విజయాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాలపరమేశ్వర్, ప్రిన్సిపాల్ పర్వీన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద పౌర్ణమి అన్నదానం

### దత్తాత్రేయ స్వామికి జలాభిషేకం, ప్రత్యేక పూజలు



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త దుబకుంట లక్ష్మణ్ సౌజన్యంతో పెరుగన్నం,పులిహోర పంపిణీ చేశారు ఈ సందర్భంగా కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ అందరికీ అయ్యప్ప స్వామి,దత్తాత్రేయ స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ పౌర్ణమి సందర్భంగా అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని మరో గాగిలాపూర్ దత్తాత్రేయ క్షేత్రంగా గజ్వేల్ దత్తాత్రేయ స్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని,అన్నారు ప్రతి పౌర్ణమి రోజు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పౌర్ణమి రోజున పెరుగన్నం దానం చేస్తే మహా పుణ్యం లభిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొగ్గుల చందు,దుబాకుంట లక్ష్మణ్, కైలాస ప్రశాంత్,ఉప్పల చంద్ర శేఖర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వామిని దర్శించుకున్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

### అంగడిపేట హనుమాన్ దేవాలయంలో మరకత లింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయంలో శుక్రవారం మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మహోత్సవము, హోమం నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు, హనుమాన్ స్వామిని దర్శించుకుని నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని పురాతన అంగడిపేట హనుమాన్ దేవాలయం ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, నూతనంగా మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు, ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని యువత సన్మార్గంలో నడవాలని, అందరిపై స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, వారితోపాటు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ చందన రవీందర్, కౌన్సిలర్స్ గోలి మమత సంతోష్, స్వప్న సురేష్, అత్తెల్లి శ్రీనివాస్, నాయకులు మన్నె వెంకటేష్, ఉడెం కృష్ణారెడ్డి, కొమరవెల్లి శంకరయ్య, దూబగుంట గాలయ్య, గడియారం స్వామి చారి, గుడాల దామోదర్, దుబకుంట లక్ష్మణ్,కైలాస శ్రీనివాస్, బెజుగామ రాజు,విజయ్,,ప్రభాకర్,శ్రీహరి,కాపర్తి వైకుంఠం, కైలాస ప్రశాంత్, షేర్ల నర్సింలు, బైరి రవి,సూరజ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నరసింహునికి ఘనంగా అష్టోత్తర శత ఘటాభిషేకం

యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారికి అష్టోత్తర శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. 108 కలశాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. 108 కలశాలలోని జలాలతో పాటు పంచామృతం తో మెళితమైన సుగంధ ద్రవ్యలతో పంచసూక్త పఠనాలు, వేదమంత్రలు,మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం వైభవంగా నిర్వహించారు. అలాగే కొండక్రింద వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా ప్రతిష్టించిన స్వామి వారి పాదాలను పూజలు ప్రారంభించారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఆలయ ఈఓ భవాని శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి, స్వామి వారి పాదాలను పూజలు చేసి గిరిప్రదక్షిణ ప్రారంబించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు,స్థానికులు,ఆలయ అధికారులు కొండచుట్టు గిరిప్రదక్షిణ



చేశారు. ఆలయ కొండ చుట్టూ అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు. కోలాటాలు, భక్తిగీతాలాపనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, లక్ష్మీ



నరసింహుడి నామస్మరణ చేస్తూ గిరిప్రదక్షిణ చేశారు. గిరి ప్రదక్షిణ చేసి లక్ష్మీ నర్సింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## మే డే సందర్భంగా లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) గజ్వేల్ పట్టణంలో మే డే సందర్భంగా లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు ఎండీ కరీం నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు, ఎస్.కె ఫరీద్, కోశాధికారి ఆర్. దయాకర్, సభ్యులు ఎండీ యూసుఫ్, రాజు చారి, విజయ్, దుర్గేష్, సోహెల్, బాలేష్, సోను, పాషా, స్వామి, వెంకటేష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటో డ్రైవర్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మే డే ప్రాముఖ్యతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విజయవాడ రైల్వే డివిజన్ ఆస్పత్రిలో నిర్వాకం?

### - రోగులపై నిర్లక్ష్యం

**విజయవాడ** విజయవాడ రైల్వే డివిజన్ ఆస్పత్రిలో సమస్యలు రోజురోజుకు ముదురుతున్నాయి. ప్రాథమిక సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో కూడా ఆస్పత్రిలోని వాటర్ కూలర్లు పనిచేయకపోవడం వల్ల చల్లటి నీరు దొరకక రోగులు అవస్థలు పడుతున్నారు. ఉక్కపోత, ఎండ వేడి మధ్య కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఆపరేషన్ థియేటర్ నుంచి రోగులను వార్డులకు తరలించేందుకు వీల్ చైర్లు కూడా లేకపోవడం పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో స్పష్టం చేస్తోంది. వృద్ధులు, శస్త్రచికిత్స చేయించుకున్న రోగులు కూడా నడుచుకుంటూ వార్డులకు వెళ్లాలని నర్సింగ్ సిబ్బంది సూచించడం ఆందోళన కలిగిస్తోంది.పోస్ట్ సర్జికల్ వార్డుల్లో రోగులకు ఫ్యాన్లు మాత్రమే అందుబాటులో ఉండగా, ఏసీలు పనిచేయకపోవడం లేదా మరమ్మతులు చేయకపోవడం మరింత ఇబ్బందులను కలిగిస్తోంది. ఆస్పత్రి నిర్వహణలో ప్రతి దశలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక రైల్వే ఉద్యోగుల వైద్య సేవల విషయంలో కూడా తీవ్ర అసమానతలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. గ్రూప్ అ, గ్రూప్ ఆ ఉద్యోగులకు మాత్రమే ఈ ఆస్పత్రి సేవలు పరిమితమై ఉండగా, ఉన్నతాధికారులు కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కింది స్థాయి ఉద్యోగుల ఆరోగ్యంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.మొత్తంగా, విజయవాడ రైల్వే ఆస్పత్రి నిర్వహణపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకుని సౌకర్యాలు మెరుగుపరచాలని రోగులు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉద్యోగ భద్రత కోసం మేడే స్ఫూర్తితో పోరాటం చేద్దాం

**రాజాపేట** ప్రభుత్వ, ప్రైవేటు సెక్టర్ లో పనిచేసే అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వాలపై మేడే స్ఫూర్తితో పోరాటాల్లో పాల్గొనాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల స్థితిగతులు మాత్రం మారడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశ వైఖరితో ఉందని కేంద్ర ప్రభుత్వ స్కీములో పనిచేసే అనేకమంది కార్మికులు ఉద్యోగ భద్రత లేక పనికి తగ్గ వేతనం లేక దినదిన గండంగా జీవితాలను గడుపుతున్నారని దీనికి తోడుగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మికుల పొట్ట గొట్టాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందన్నారు. పోరాటాలు చేయకుంటే ప్రభుత్వం మరింత నిరంకుశత్వానికి తెగబడుతుందని మేడే స్ఫూర్తితో ఉద్యోగ భద్రత కోసం కనీస వేతనాల కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు పబ్బోజు రాధమ్మ, ప్రజా సంఘాల కటికల రామచంద్రం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట రవికుమార్ అంగన్వాడీలు నాయకులు పాల్గొన్నారు.

## లోక్‌భవన్‌లో గుజరాత్, మహారాష్ట్రల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**విజయవాడ,** 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లోక్‌భవన్‌లో జరిగిన గుజరాత్, మహారాష్ట్రల ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, గుజరాత్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని 'గుజరాత్ గౌరవ్ దివస్'గా జరుపుకుంటురని, గుజరాత్ ప్రాచీన చరిత్ర వేదకాలం నాటిదని, అందులో సోమనాథ ఆలయం, గర్వోగఢ్ గిర్నార్ వంటి చారిత్రక ప్రదేశాల ప్రస్తావన ఉందని అన్నారు. గుజరాత్ కేవలం సాంస్కృతికంగానే గొప్పది కాదని, అది ఒక ఆర్థిక శక్తి కేంద్రమని, 1960 నుండి ఈ రాష్ట్రం వస్త్ర, వ్యవసాయ, సముద్ర వాణిజ్యంలో అగ్రగామిగా నిలిచి అసాధారణమైన వృద్ధిని సాధించిందని, రాష్ట్రంలోని ఓడరేవులు భారతదేశ శ్రేయస్సుకు ముఖద్వారాలుగా ఉన్నాయని గవర్నర్ అన్నారు.మహారాష్ట్ర అన్ని భారత రాష్ట్రాలలో మూడవ అతిపెద్ద రాష్ట్రం మరియు జనాభాలో రెండవ స్థానంలో ఉందని, రాష్ట్ర రాజధాని అయిన ముంబై దేశ ఆర్థిక రాజధాని అని, అలాగే భారతీయ చలనచిత్ర మరియు టెలివిజన్ పరిశ్రమకు కేంద్రమని గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ అన్నారు. దేశ పారిశ్రామిక ఉత్పత్తిలో సుమారు 15% వాటాతో మహారాష్ట్ర అత్యంత సంపన్న రాష్ట్రమని గవర్నర్ తెలిపారు.గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్ వ్రత్ మరియు మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మల వీడియో సందేశాలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం కుమారి వైష్ణవి జానపద గీతాలు ఆలపించగా, గుజరాతీ సమాజ్ సభ్యులు గర్బా నృత్య ప్రదర్శన ఇచ్చారు.గవర్నర్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్. సూర్య ప్రకాష్, లోక్ భవన్ అధికారులు మరియు సిబ్బంది, విజయవాడ మరియు పరిసర ప్రాంతాల్లోని విద్యాసంస్థలలో చదువుతున్న'ుజరాత్ మరియు మహారాష్ట్ర విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బోయిన్ పల్లిలో హమాలీ కార్మికుల ర్యాలీ

**సికింద్రాబాద్** కార్మికులు పోరాడి సాధించుకున్న 44చట్టాలను పునరుద్ధరించాలని సీపీఐ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడే సందర్భంగా బోయిన్ పల్లి మార్కెట్ యార్డు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన హమాలీ కార్మికుల ర్యాలీ, సభలో చాడ ముఖ్య అతిధిగా హాజరై అరుణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఆరోపించారు.

44చట్టాలను తొలగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకువచ్చి నిరంకుశ పాలన కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు చేసిన ప్రభుత్వం దిగిరావడం లేదని తెలిపారు. 44చట్టాలను పునరుద్ధరణ కోసం చేస్తున్న సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు చివరకు బీజేపీ అనుబంధ కార్మిక సంఘం బీఎంఎస్ కూడా మద్దతు పలుకుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటికైనా దిగివచ్చి 44చట్టాలను పునరుద్ధరించాలని, లేదంటే కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## ఊట్ల వెంకట నాగ తనుషను అభినందించిన కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు** పదవ తరగతి ఫలితాల్లో బద్వేలు పట్టణానికి చెందిన ఊట్ల వెంకట నాగ తనుష అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షల్లో, సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన తనుష 598/600 మార్కులు సాధించి కడప జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్‌తో పాటు స్టేట్ సెకండ్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో బద్వేలు కీర్తిని చాటిన తనుషను, వారి తల్లిదండ్రులు వెంకట చలపతి అనంత పద్మలతను కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తనుష సాధించిన ఈ ఘనతకు గుర్తింపుగా రూ.10,000 నగదు బహుమతిని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనుష సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

## ఆర్టీసీ బస్ డిపోలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు

### - ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్** హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్ఆర్టీసీ కార్మికులతో కలిసి మే డే వేడుకలు జరుపుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, ఆర్టీసీ ఈడి సోలమన్, కౌన్సిలర్ లు,ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, ఏసిపి సదానందం,ఆర్టీసీ కార్మికులు.మేడే వేడుకల్లో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించిన సభ.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులకు శ్రమైక జీవులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు.మేడే ను హుస్నాబాద్ ఆర్టీసీ డిపో లో జరుపుకుంటున్నాంప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.మీ సమస్యల పరిష్కారం కోసం రవాణా శాఖ మంత్రి గా ప్రభుత్వానికి వారధి గా ఉంటా.

## నాచ్ ల్యాబ్‌లో పేలుడు

### - పలువురు కార్మికులకు గాయాలు - మేడే నాడు విషాదం

**నల్గొండ** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం, వెలిమనేడు సమీపంలో నాచ్ ల్యాబ్ ఓ శుక్రవారం రియాక్టర్ పేలింది. ఘటనలో తొమ్మిది మంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. మే డే రోజున.. కార్మికులతో పని చేయించారని పలువురు ఆరోపించారు. ఇదే కంపెనీలో గత నెలలో రియాక్టర్ పేలుడు సంభవించి ఒకరు మృతి చెందాడు. ఇద్దరికీ గాయాలు అయ్యాయి. నెల రోజుల్లోనే రెండోసారి పేలుడు ఘటనలు జరిగాయి.

## కరెంట్ తీగలు తాకి ట్రాక్టర్ దగ్ధం

**కామవరపుకోట** కామవరపుకోట శివారు మంకినపల్లి వద్ద శుక్రవారం మధ్యాహ్నం గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. వాటర్ ట్యాంకర్ దగ్గర సమీపంలో కరెంటు తీగలు కిందకు వేలాడుతూ ఉండటంతో అటుగా వస్తున్న గడ్డి ట్రాక్టర్కు మంటలు చెలరేగాయి. డ్రైవర్ చాకచక్యంతో సమీపంలో ఉన్న చెరువులోకి ట్రాక్టర్ను దింపాడు. హైడ్రాలిక్ సిస్టం పనిచేయకపోవడంతో సమీపంలో ఉన్న రైతులు బకెట్లతో చెరువులోని నీళ్లను మంటలపై వెదజల్లి ఆర్పుతున్నారు.

## పాయకరావుపేటలో మంత్రి అనిత పర్యటన

**అనకాపల్లి** పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. కోటఉరట్ల మండలం రామచంద్రపురం గ్రామంలో స్తానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగునా హారతులతో స్వాగతం పలికారు. రామచంద్రపురం గ్రామంలో ఇంటింటికి వెళ్లి మంత్రి పింఛన్లు పంపిణీ చేసారు.అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ ఎన్టీ రామారావు గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటఉరట్ల మండలం సుంకపుర గ్రామంలో గంగమ్మ తల్లి పండగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు.హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అంకితభావం, కృషితో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న శ్రామిక సోదర సోదరీమణులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు. కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది. రెండోసారి పొలిట్ బ్యూరో సభ్యురాలుగా నాకు అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు, నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు. పొలిట్ బ్యూరో సభ్యురాలుగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలగా అభివృద్ధి చెందుతున్నాయి. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. రామచంద్రపురం గ్రామంలో కోటి 16 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసుకున్నాం. 2014 -19 సమయంలో పందూర్ బ్రిడ్జిని శంకుస్థాపన చేసుకుంటే,
మరల ఎన్డీఏ ప్రభుత్వంలోని బ్రిడ్జి పనులు పూర్తి చేసుకున్నాం. దేశంలోనే అత్యధికంగా పింఛనులు ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పాయకరావుపేట నియోజకవర్గంలో ఔఖీఇఉా 40 కోట్లు, ఆర్ అండ్ బి నుండి 40 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేసుకున్నాం. పాయకరావుపేట నియోజకవర్గంలో పరిశ్రమల రాకతో పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయి. స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయి. కోటవురట్ల మండలంలో కూడా పరిశ్రమలు తీసుకొస్తామని అన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల కల్పనకు

# ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- చంద్రగిరిలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం
- లబ్ధిదారులకు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలం, స్థంభంపల్లి అనుబంధ గ్రామమైన చంద్రగిరిలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారురాలు సంద్రగిరి లావణ్య-అంబేద్కర్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం గృహాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల వరకు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలు యధాతథంగా అమలు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు
- వేములవాడలో ఘనంగా "మే డే" వేడుకలు



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో గుమ్మిపుల్లయ్య భవన్, మున్సిపల్ ఆఫీస్ ముందు, లేబర్ అడ్డా వద్ద మేడే సందర్భంగా జెండాలు ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, మున్సిపల్ ఛైర్మన్ పుల్కమ్ రాజు, కౌన్సిలర్ కొండ శేఖర్, తోట రాజు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ 1886లో చికాగో హే మార్కెట్ ఉద్యమం ద్వారా 8 గంటల పని విధానం కోసం జరిగిన పోరాటాలను గుర్తుచేశారు. కార్మికుల హక్కుల కోసం ఎర్ర జెండా కింద ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో కార్మిక చట్టాల మార్పులను వ్యతిరేకిస్తూ, పాత 44 చట్టాలను యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిరిసిల్ల పవర్‌లూం కార్మికులకు కనీస వేతనం అమలు, వర్క్ టు ఓనర్ పథకం, నైట్ డ్యూటీ రద్దు,పీఎఫ్,ఈఎస్ఐ సదుపాయాలు,ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం, బీడీ కార్మికులకు వీడిఏ చెల్లింపు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, రెండో ఏఎన్ఎంలకు పూర్తి జీతం, భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్, వివిధ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎల్లా దేవరాజు,కేవీ అనసూర్య, గాజుల పోశెట్టి, పందుల మల్లేశం, గాజుల చంద్రయ్య, అడ్లూరి కేతవ్వ, తాళ్లపల్లి లక్ష్మి,సదా, కళ్ళేపల్లి నర్సయ్య, శ్రీరామ్ నర్సయ్య, పందుల బీమయ్య, పందుల భారతమ్మ, దేవదాసు, అంజి, సంగీపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదోన్నతి ఓ మైలురాయి

- జిల్లా ఎస్పీ : మహేష్ బి గితే
- డీఎస్పీగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లుకు ఎస్పీ అభినందనలు



సిరిసిల్ల / చందుర్తి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖలో సేవలందిస్తున్న చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో కష్టపడి, నిబద్ధతతో పనిచేసే అధికారులకు పదోన్నతులు లభించడం గర్వకారణమన్నారు. వెంకటేశ్వర్లు ప్రజా భద్రత కోసం ఎన్నో ఏళ్లుగా చేసిన సేవలకు ఈ పదోన్నతి తగిన గుర్తింపని పేర్కొన్నారు.డీఎస్పీ హోదాలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించాలని సూచించారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని, అది బాధ్యతలను కూడా పెంచుతుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలిపారు.

# భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి. బసంత్ రెడ్డి
- ఎస్సీస్సీ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు
- టాపర్స్ ను ఘనంగా సన్మానించిన పాఠశాల యాజమాన్యం



భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా,భీంగల్ పట్టణంలో ఎస్.ఎస్.సీ--2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాల ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకొని తమ ప్రతిభను చాటుకున్నారు.బంక వెంకట హరణి 577 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, మల్లెల సాయి స్మైలికా 576 మార్కులతో ద్వితీయ స్థానం, పిట్ల లక్ష్మి ప్రణతి 575 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. మొత్తం 65 మంది విద్యార్థుల్లో 60 మంది 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అలాగే 570కు పైగా మార్కులు 8 మంది, 550కు పైగా మార్కులు 22 మంది విద్యార్థులు సాధించి పాఠశాల చరిత్రలో ప్రత్యేక ముద్ర వేశారు.ఈ సందర్భంగా



550కు పైగా మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులను పాఠశాల కమిటీ సభ్యులు సన్మానించారు. పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి. బసంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. తమ తల్లిదండ్రులు, గ్రామం, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు వి. శంకర్, ప్రధాన కార్యదర్శి జి. నర్సయ్య, సంయుక్త కార్యదర్శి పి. మనోహర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ పి. సాయి చరణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

## పరస్పర సహకారంతో కేసుల పరిష్కారం

- మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి : మాధవి




మెట్ పల్లి.(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా,మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి న్యాయవాదులతో సమన్వయం కీలకమని పేర్కొన్నారు. శుక్రవారం మెట్‌పల్లి బార్ అసోసియేషన్ నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో పాల్గొని, బార్-బెంచ్ సంబంధాలు బలోపేతం చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కొండా ప్రవీణ్ కుమార్, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, బర్ల లక్ష్మణ్, ఎండీ వలీయొద్దీన్, కంతి మోహన్ రెడ్డి, ఏలేటి నరేందర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బద్దం లక్ష్మా రెడ్డి, పుప్పాల భానుమూర్తి, ఒజ్జెల శ్రీనివాస్, వేముల సునీల్, కటకం వేణుగోపాల్, తోగిటి రాజశేఖర్, పుప్పాల లింబాద్రి, జేడి సుధాకర్, తెడ్డు ఆనంద్, రాంపల్లి జగన్, నీరటి రమణ, కోటగిరి చైతన్య, మాలేపు సంధ్యా రాణి, పురుషోత్తం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థుల ప్రతిభకు మరో నిదర్శనం

- ఎస్సెస్సీ ఫలితాల్లో ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్‌కు విద్యార్థుల ఉత్తమ ప్రతిభ హర్షణీయం
- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) 2026 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఎన్. వినూత్న సాయి 561 మార్కులు, బోయిని అభిసారిక 535 మార్కులు, రంగి రిత్విక్ 520 మార్కులు, పులి శివ సాయి 517 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం విద్యార్థులను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా కృషి, పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధించగలరని ఈ విజయాలు నిరూపించాయి. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి ఉన్నత విద్యలో కూడా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం ఎంతో కీలకమైందని" తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం, ప్రిన్సిపాల్ బిల్ల చంద్రమౌళి,ఉపాధ్యాయులు శ్రీపతి కృష్ణహరి,రాంప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి,బోయినిపల్లి ఏఎంసీ ఛైర్మన్ బోయిని ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం : టీటీడీ



తిరుపతి (ప్రశ్న న్యూస్) చిత్రాపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ గోవిందరాజస్వామివారి పొన్నకాల్వ ఉత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 3 గంటలకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి, శ్రీ కృష్ణస్వామి, శ్రీ ఆండాళ్ అమ్మవారు, సేనాధిపతి వారు వేర్వేరు తిరుచ్చిలపై ఊరేగింపుగా బయలుదేరి తనపల్లి రోడ్డులోని పొన్నకాల్వ మండపానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు చిరంజీవి, శేషగిరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్మికులు సుఖంగా ఉంటేనే

# రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

- కార్మిక శాఖ మంత్రి సుభాష్.
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు
- అసంఘటిత రంగ కార్మికులు ఈ-శ్రమ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే ప్రమాద బీమా కింద రూ. 20 లక్షల వరకు సాయం




మంగళగిరి (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు మే డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. టీఎన్టీయూసీ (టి ఎన్ టి యు సి ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయ ఆవరణలో టీఎన్టీయూసీ జెండాను కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ & అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామకృష్ణంరాజు తదితరులు పాల్గొని కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేదికపై ఉన్న పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. కార్మికుల హక్కుల కోసం ఎన్టీఆర్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు తరలివచ్చారు. "కార్మిక శక్తి - దేశ ప్రగతి" అనే నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ముందుగా కార్మికులందరి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ పార్టీ ఎప్పుడూ కార్మిక, కర్షక పక్షపాతిగానే వ్యవహరించింది. మన పార్టీ జెండాలోనే నాగలి, చక్రం, అలాగే గుడిసె గుర్తులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, టీఎన్టీయూసీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిపై ఇప్పటికీ స్పష్టత లేని వైసీపీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

- మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్
- ఋషికొండ ప్యాలెస్ కోసం అడుగుకు ?35,714 తగలేసిన జగన్‌కు రాజధానిపై మాట్లాడే అర్హత లేదు



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఆంధ్రరాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అయిన అమరావతి నిర్మాణం యుద్ధప్రాతిపదికన సాగుతుంటే, ఓర్వలేక వైఎస్ జగన్మోహన్ రెడ్డి , వారి పార్టీ నేతలు పనిగట్టుకుని అబద్ధాలు ప్రచారం చేయడం దుర్మార్గమని మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు ఎంఏ షరీఫ్ విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేక దృష్టి సారించి, అమరావతిని ఒక నిశ్చయమైన గడువులోగా పూర్తి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. పనులు శరవేగంతో జరుగుతుంటే, అభివృద్ధిని చూసి వైసీపీ నేతలకు కళ్లమంటగా ఉందని ధ్వజమెత్తారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 151 స్థానాల నుండి కేవలం 11 స్థానాలకే మిమ్మల్ని ప్రజలు పరిమితం చేశారంటే.. మీ పాలన ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని స్థితికి వచ్చినా, జగన్ లో గానీ, ఆ పార్టీ నేతల్లో గానీ మార్పు రాకపోవడం విచారకరం అన్నారు.

# వైభవంగా ఆరంభమైన శ్రీ వేదనారాయణస్వామివారి బ్రహ్మోత్సవాలు



నాగలాపురం(ప్రశ్న న్యూస్) శ్రీ వేదవల్లీ సమేత శ్రీ వేదనారాయణ స్వామివారి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణ మహోత్సవంతో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి పారవశ్యంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నినాదాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఈ పవిత్ర కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు పర్యవేక్షిస్తారని ఆధ్యాత్మిక విశ్వాసం.అనంతరం ఉదయం 5.30 నుండి 6.30 గంటల మధ్య మేషలగ్నంలో ధ్వజారోహణ ఘట్టం వైఖానస ఆగమ విధానంలో ఘనంగా నిర్వహించారు. గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై ఆవిష్కరించి, పూజలు చేసి ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. దీని ద్వారా 18 గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించినట్లు భావిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, చంగల్ రాయులు, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణరథంపై సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారి దివ్య కటాక్షం : టిటిడి

## గోవింద నామస్మరణల మధ్య దివ్య దర్శనానందం



తిరుచానూరు(ప్రశ్న న్యూస్) శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం స్వర్ణరథోత్సవం భక్తి వైభవంతో అద్భుతంగా జరిగింది. సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆశీనురాలై భక్తులకు దివ్య కటాక్షం ప్రసాదించారు.ఆలయంలో వైదిక కార్యక్రమాల అనంతరం అర్చకులు అమ్మవారి ఉత్సవమూర్తిని శాస్త్రోక్తంగా స్వర్ణరథంపై ప్రతిష్ఠించారు. అనంతరం నాలుగు మాడ వీధుల్లో స్వర్ణరథం సంచరించగా, భక్తుల గోవింద నామస్మరణలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.ప్రత్యేకంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అపార భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం విశేష ఆకర్షణగా నిలిచింది. కర్పూర హారతులు సమర్పిస్తూ అమ్మవారి దివ్య దర్శనంతో భక్తులు ఆధ్యాత్మికానందంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఎస్ ఈ నరసింహ మూర్తి, ఏఈఓ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ చెంగల్ రాయులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చలపతి తదితర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో న్యూఢిల్లీ శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



న్యూఢిల్లీ(ప్రశ్న న్యూస్) శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. రాత్రి 7.30 గంటలకు స్వామివారు పెద్దశేషవాహనంపై విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 9 నుంచి 10.30 గంటల మధ్య మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం.ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు.ఈ కార్యక్రమంలో న్యూ ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షులు సుమంత్ రెడ్డి, ఆలయ ఏఈవో బాలరాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రంగనాయక్, ఉదయ్ కుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దళిత నాయకుడు కరుణాకర్ కరుణాకర్ పై కక్ష సాధింపు - బిఆర్ఎస్ ఆగ్రహం



## - ప్రశ్నిస్తే అరెస్టా సుంకె రవిశంకర్ ఫైర్

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలో బిఆర్ఎస్ నాయకుడు అక్కెనపల్లి కరుణాకర్ అరెస్టు రాజకీయంగా దుమారం రేపింది. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆయనను పరామర్శించి, అభివృద్ధిని ప్రశ్నించినందుకే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై ఆరోపించారు. దళిత నాయకుడిపై కక్షసాధింపుగా చర్యలు తీసుకున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ కార్యకర్తల ఫిర్యాదులను పట్టించుకోని పోలీసులు, కాంగ్రెస్ నేతల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం పక్షపాతమని పేర్కొన్నారు. ఎలాంటి కేసులు పెట్టినా వెనక్కి తగ్గబోమని, ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు కత్తెరపాక కొండయ్య,ప్రధానకార్యదర్శి

# ప్రజా ప్రశ్న ఎఫెక్ట్..

- 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు
- ఆసుపత్రి నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షణ
- నాణ్యత లోపం ఉంటే సహించేదే లేదు
- అధికారులు ,కాంట్రాక్టర్ పై మంత్రి ఆగ్రహం
- సమికృత ,మున్సిపల్ ఆఫీస్ నిర్మాణ పనుల పర్యవేక్షించిన శ్రీధర్ బాబు
- అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి
- నిర్ణత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం
- మంథని అభివృద్ధి పై ప్రత్యేక ద్రుష్టి : శ్రీధర్ బాబు





మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం తో పాటు అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు పట్టించుకోనే వారె కరువయ్యారని గత నెలలో " ప్రజా ప్రశ్న " లో కథనం ప్రచురితమైంది.ఈ కథనం స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి వెళ్ళింది.దింతో శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు మంథనిలో పర్యటించారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల నిర్మాణాలను శ్రీధర్ బాబు దగ్గరుండి సందర్శించి పర్యవేక్షించారు.దీనిలో భాగంగా మంథనిలో నూతన 50 పడకల నిర్మాణల పనులను మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. కాగా ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన అధికారులు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులను చూడలేదు.మంత్రి శ్రీధర్ బాబు వచ్చారని తెల్సిన అధికారులు హుటా హుటినా ఆసుపత్రి వద్ద ప్రత్యేక్షమయ్యారు.దింతో అధికారులు, కాంట్రాక్టర్ పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.నాణ్యత లోపం ఉంటే సహించేదే లేదని హెచ్చరించారు.అదే విధంగా సమికృత ,మున్సిపల్ ఆఫీస్ నిర్మాణ పనుల పర్యవేక్షించారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులను అడిగి తెలుసున్నారు.అయితే నిర్ణత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.ముఖ్యంగా మంథని అభివృద్ధి పై ప్రత్యేక ద్రుష్టి పెడుతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# శ్రీతాళ్లపాక అన్నమయ్య 618వ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి : టిటిడి.

## మే 2 నుండి 8వ తేదీ వరకు ఉత్సవాలు



తిరుపతి (ప్రశ్న న్యూస్)సంకీర్తనలతో శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 618వ జయంతి ఉత్సవాలు మే 2 నుండి 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరంలలో జయంతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**తాళ్లపాకలో..** తాళ్లపాకలోని ధ్యానమందిరంలో మే 2వ తేదీన ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మొదటగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మరియు స్థానిక కళాకారులచే సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీవారి కల్యాణం కన్నుల పండుగగా జరుగనుంది.ఇందులో భాగంగా మే 2 నుండి 8వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు గాత్ర సంగీతం, హరికథ, నృత్య, నాటక ప్రదర్శన కార్యక్రమాలు జరుగనున్నాయి.రాజంపేటలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద మే 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్ సేవ జరుగనుంది. అదేవిధంగా మే 2 నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు సంగీత, వాద్య, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.

**తిరుపతిలో..**తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో మే 2వ తేదీ ఉదయం 9 గంటలకు సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానంతో జయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు సంగీత సభ, ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు హరికథ గానం జరుగనుంది.మే 3 నుండి 7వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాహిత్య సదస్సులు జరుగనున్నాయి. మే 8వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ కోదండరామస్వామివారి ఆస్థానం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సంగీత సభ, హరికథ గానం జరుగనుంది. ఇందులో భాగంగా మే 2 నుండి 8వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు గాత్ర సంగీతం, నృత్య, వాద్య, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.

మహతి కళాక్షేత్రంలోనూ మే 2 నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు సంగీత, నృత్య, వాద్య కార్యక్రమాలు జరుగనున్నాయి.

# కార్మికుల శ్రమ దోచుకుంటున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి: గుంటుకు రవి

## మే డే సందర్భంగా గజ్వేల్‌లో భారీ ర్యాలీ



గజ్వేల్( ప్రశ్న న్యూస్ ) కార్మికుల శ్రమను దోచుకుంటూ కొందరు కాంట్రాక్టర్లు, బిల్డర్లు, యజమానులు కార్మికులను అన్యాయంగా వేధిస్తున్నారని గజ్వేల్ మండల మేస్త్రి సంఘం అధ్యక్షుడు గుంటుకు రవి, గౌరవ అధ్యక్షుడు గాలెంక నర్సింలు తీవ్రంగా విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న వారిపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తాపి సెంట్రింగ్ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని నినాదాలు చేశారు.ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ,

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు తగిన వేతనాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పని చేసినప్పటికీ వేతనాలు ఆలస్యంగా చెల్లించడం, వేతనాల్లో కోతలు పెట్టడం, ఓవర్ టైమ్‌కు అదనపు చెల్లింపులు లేకపోవడం వంటి సమస్యలు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు.

నిర్మాణ పనుల్లో సరైన భద్రతా చర్యలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, గాయపడినా చికిత్స ఖర్చులు కూడా కార్మికులే భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాణాలకు విలువ ఇవ్వడం లేదని మండిపడ్డారు.కార్మికులకు కనీస వేతనం, పని భద్రత, ప్రమాద బీమా, ఆరోగ్య సదుపాయాలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి హక్కులు తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నిర్మాణ రంగంలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి పెట్టేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కార్మికుల శ్రమను దోచుకునే కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, మేస్త్రులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మే డే ప్రాముఖ్యతను తెలియజేస్తూ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడతామని నాయకులు తెలిపారు.

# జూన్ 4న వస్తున్న రామ్ చరణ్ పెద్ది..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, డైరెక్టర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రూరల్ యాక్షన్ డ్రామా విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాను ఈ ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు శుక్రవారం వెల్లడించారు. ఈ మేరకు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ఖాతాలో, "జూన్ 4న 'పెద్ది'ని కలవండి. థియేటర్లలో కలుసుకుందాం" అని పోస్ట్ చేశారు. ఈ మేరకు రిలీజ్ పోస్టర్ ను కూడా పంచుకున్నారు.సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిన వెంటనే ఈ ప్రకటన రావడం గమనార్హం. మే 1వ తేదీ తెల్లవారుజామున, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు 'పెద్ది' షూటింగ్ పూర్తయినట్టు ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చరణ్‌తో తన ప్రయాణం గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "రామ్ చరణ్‌తో 'పెద్ది' ఒక మధురమైన ప్రయాణం. ఆయనతో పనిచేయడం చాలా ప్రత్యేకం. తెరపై పవర్‌హౌస్ పెర్ఫార్మర్, తెర వెనుక అద్భుతమైన స్నేహితుడు. మేమిద్దరం కలిసి సృష్టించిన జ్ఞాపకాలకు కృతజ్ఞతలు" అని రత్నవేలు పేర్కొన్నారు. ప్రతి ఫ్రేమ్‌లో అద్భుతమైన నటనను ప్రదర్శించడమే కాకుండా, నిజ జీవితంలోనూ ఎంతో స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి అని చరణ్‌ను ఆయన కొనియాడారు.ఈ సినిమా కోసం చివరిగా ఒక స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించినట్టు గతంలోనే వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌లో రామ్ చరణ్‌పై ఈ పాటను చిత్రీకరించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాటలో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే ఒక సర్‌ప్రైజ్ ఎలిమెంట్ ఉంటుందని యూనిట్ వర్గాలు తెలిపాయి. ట్యూన్, డ్యాన్స్, గ్రాండ్ సెట్, అందులోని సర్‌ప్రైజ్‌తో ప్రేక్షకులు థియేటర్లలో ఉర్రూతలూగడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఇది మరో చార్ట్‌బస్టర్ అవుతుందని అప్పట్లో పేర్కొన్నారు.వాస్తవానికి ఈ సినిమాను ముందుగా విడుదల చేయాలని భావించినా, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం కేటాయించేందుకే జూన్‌కు వాయిదా వేస్తున్నట్టు వారం క్రితం నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ప్రకటించింది. "మా సినిమా పాటలు, గ్లింప్స్‌కు వస్తున్న స్పందన అద్భుతంగా ఉంది. సినిమా టాకీ పార్ట్ పూర్తయింది, కేవలం ఒక పాట మాత్రమే మిగిలి ఉంది. ఎడిట్ చూసుకున్నాం, అవుట్‌పుట్‌తో చాలా సంతోషంగా ఉన్నాం. ఇంత మంచి కంటెంట్‌ను అత్యుత్తమంగా అందించాలనుకుంటున్నాం. అందుకే మా టెక్నీషియన్లకు, పోస్ట్ ప్రొడక్షన్ బృందానికి కాస్త ఎక్కువ సమయం ఇచ్చి, పూర్తి నాణ్యతతో మీ ముందుకు రావాలని నిర్ణయించుకున్నాం" అని ఆ ప్రకటనలో వివరించింది. అందుకే సినిమాను జూన్‌కు వాయిదా వేస్తున్నామని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపింది. ఇప్పుడు ఆ తేదీని ఖరారు చేశారు.బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది'పై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటులు శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతికంగానూ ఈ సినిమా ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కుతోంది. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్షన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




# 'జెట్లీ' చేపట్టే సీక్రెట్ ఆపరేషన్



సత్య, వెన్నెల కిషోర్, రియా సింఘా, అజయ్ ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'జెట్లీ' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. రితేష్ రానా దర్శకత్వంలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. గురువారం కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. మధ్యతరగతి ప్రజలను మోసం చేసి దుబాయ్‌కి పారిపోతున్న ప్రజాపతిని (అజయ్) పట్టుకోవడానికి నిర్వహించే సీక్రెట్ ఆపరేషన్ నేపథ్యంలో ట్రైలర్ ఆసాంతం వినోదాన్ని పంచింది. హీరో సత్య సీరియస్‌గా కనిపిస్తూనే నవ్వించారు. యాక్షన్ సీన్స్‌లో కూడా వినోదాన్ని పండించారు. సత్య-వెన్నెల కిషోర్ కామెడీ హైలైట్‌గా నిలిచింది. ఫ్లైట్ నేపథ్యంలో సాగే డార్క్ కామెడీ చిత్రమిదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కాలభైరవ సంగీతాన్నందించారు.



# క్రమశిక్షణ లేదు..

**- ఒళ్లు బలిసి సినిమాలు తీస్తున్నారు: రవిబాబు**



టాలీవుడ్ నటుడు, దర్శకుడు రవిబాబు తన తాజా చిత్రం 'రేజర్' విడుదల సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పరిశ్రమలో పెను సంచలనంగా మారాయి. మే 8న తన తండ్రి చలపతిరావు జయంతి సందర్భంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న తరుణంలో, ఆయన చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుత సినిమా నిర్మాణ విధానంపై రవిబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో క్రమశిక్షణ కరవైందని ఆయన ఆరోపించారు. గతంలో ఫిల్మ్ (రీల్) మీద షూటింగ్ చేసేటప్పుడు ప్రతి అడుగు ఎంతో ఖరీదైనదని, అందుకే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో అంకితభావంతో పనిచేసేవారని రవిబాబు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అంతా డిజిటల్ కావడంతో బాధ్యతారాహిత్యం పెరిగిందని ఆయన మండిపడ్డారు. "ఇప్పుడు చిప్ తీయడం, డేటా తుడిచేయడం సులభమైపోయింది. దీనివల్ల సమయానికి, డబ్బుకి విలువ లేకుండా పోయింది. సరైన ప్రొడక్షన్ ప్లానింగ్ ఉండటం లేదు. నిజం చెప్పాలంటే, ఇప్పుడు సినిమాలు తీసేవాళ్ళు ఒళ్ళు బలిసి తీస్తున్నారు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.రవిబాబు వాడిన 'ఒళ్ళు బలిసి' అనే పదంపై సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది. నేటి తరం స్టార్ హీరోలను, టెక్నీషియన్లను ఉద్దేశించి ఇలాంటి పదజాలం వాడటం సరికాదని పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రేజర్' సినిమాను బహిష్కరించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.మరోవైపు, రవిబాబు వ్యాఖ్యల్లో వాస్తవం ఉందని కొందరు సమర్థిస్తున్నారు. విచ్చలవిడిగా బడ్జెట్ పెంచేస్తూ, క్రమశిక్షణ లేకుండా షూటింగ్‌లు చేయడం వల్ల నిర్మాతలు రోడ్డున పడుతున్నారని, ఆయన అన్నది పచ్చి నిజమని వారు వాదిస్తున్నారు.


# వైసీపీ నేతలపై యాంకర్ రష్మి ఫైర్..

**- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఏపీలో ఇంధన కొరతపై నిరసన తెలుపుతూ వైసీపీ నేత భూమన అభినయ్ రెడ్డి చేసిన వినూత్న ప్రయోగం ఇప్పుడు జంతు హింస వివాదానికి దారితీసింది. రాజకీయ నిరసనల కోసం మూగజీవాలను హింసించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రముఖ యాంకర్ రష్మి కూడా ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదం వివరాల్లోకి వెళితే... తిరుపతిలో పెట్రోల్, డీజిల్ కొరతను నిరసిస్తూ ఒక ఆటోను ఎడ్లబండిపై ఎక్కించి నిరసన ప్రదర్శన చేపట్టారు. అయితే, కేవలం ఆటోనే కాకుండా, అందులో మనుషులు కూర్చోవడం, ఎడ్లబండి పైన కూడా జనం ఉండటంతో ఆ భారాన్ని మోయలేక ఎద్దు తీవ్రంగా ఇబ్బంది పడింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రాజకీయ ప్రయోజనాల కోసం ఎద్దులను అంతలా హింసించాలా? అంటూ నెటిజన్లు, టీడీపీ మద్దతుదారులు, జంతు ప్రేమికులు మండిపడుతున్నారు. జంతు ప్రేమికురాలిగా పేరున్న నటి, యాంకర్ రష్మి ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. "ఆ ఎద్దు పడ్డ ఆవేదన ఈ మనుషులపై వెయ్యి రెట్లు ఎక్కువగా పడాలి" అంటూ ఆమె తన ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. పెటా, యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఈ ఘటనపై తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇటీవలే 40 హస్కీ కుక్కలను చంపేసిన ఘటనను కూడా గుర్తు చేస్తూ, మూగజీవాల పట్ల జరుగుతున్న క్రూరత్వానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆమె ప్రశ్నించారు.

# కేప్ టౌన్ వీధుల్లో షారుఖ్-దీపికా సందడి

**- 'కింగ్' షూటింగ్‌తో హీటెక్కిన దక్షిణాఫ్రికా!**



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్, స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె మళ్ళీ కలిసి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు. వీరిద్దరూ జంటగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై-ఓల్టేజ్ యాక్షన్ డ్రామా 'కింగ్'. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్‌లో శరవేగంగా జరుగుతోంది. తాజాగా కేప్ టౌన్ వీధుల్లో వీరిద్దరూ కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో లీక్ అయ్యి నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో షారుఖ్ ఖాన్ 'సాల్ట్ అండ్ పెప్పర్' లుక్‌లో ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తుండగా, గర్భవతి అయిన దీపికా పదుకొణె తన ప్రెగ్నెన్సీ గ్లోతో మెరిసిపోతూ షూటింగ్‌లో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంటోంది. వీరిద్దరి మధ్య ఒక రొమాంటిక్ సాంగ్ లేదా సినిమాకు అత్యంత కీలకమైన సన్నివేశాలను అక్కడ చిత్రీకరిస్తున్నట్లు సినీ వర్గాల సమాచారం. దాదాపు రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ సినిమా ద్వారా షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ వెండితెరకు పరిచయం కాబోతుండటం విశేషం. ఇక పవర్‌ఫుల్ విలన్ పాత్రలో అభిషేక్ బచ్చన్ కనిపిస్తుండగా, సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. షారుఖ్ మరియు దీపికా కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ దగ్గర రికార్డుల వేట మొదలవుతుందని అభిమానులు ఇప్పటికే భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని 2026 డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఓటీటీలోకి 'రాకాస'..

**- హారర్ కామెడీ ఎందులో స్ట్రీమింగ్ కానుంది అంటే..!**




యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో, నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన హారర్ కామెడీ చిత్రం రాకాస ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి స్పందన అందుకున్న తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. చిన్న సినిమాగా వచ్చినప్పటికీ, మంచి నిర్మాణ విలువలు, వినోదాత్మక కథతో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'రాకాస' ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఈ సినిమాను ఇంటి వద్దే ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. ఈ సినిమా హారర్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ మేళవింపుతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలతో కలిసి చూసేందుకు సరదాగా ఉండే కంటెంట్‌గా ఇది నిలుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. వీకెండ్ లేదా హాలిడే టైంలో ఫ్యామిలీతో కలిసి చూడడానికి ఇది మంచి ఆప్షన్‌గా చెప్పవచ్చు.ఈ చిత్రాన్ని నిహారిక కొణిదెల సమర్పించగా, జీ స్టూడియోస్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. టెక్నికల్‌గా కూడా సినిమా మంచి స్థాయిలో ఉండటం, వినోదాన్ని అందించే కథా రూపకల్పన ఉండటం ఈ చిత్రానికి ప్లస్‌గా మారాయి.

# హక్కుల సాధన కోసం ఉద్యమించాలి




అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) కార్మికుల హక్కులు, త్యాగాలు, ఐక్యతను స్మరించుకుంటు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే చైతన్యం దినోత్సవమే మేడే లేదా కార్మిక దినోత్సవం మని తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, (ఎచ్ – 1725) రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం బ్రాంచ్ అధ్యక్షుడు రవికుమార్ సంతోజు అన్నారు. 'పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా, కొన్ని జాతీయ సంఘటనలు సమాజానికి పర్వదినాలుగా మారుతుండగా కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మార్చడం గొప్ప పరిణామం. ఈ క్రమంలో మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో తమ హక్కుల సాధనలో భాగంగా 1886 లో ఉవ్వెత్తున ఎగిసిన కార్మికుల తిరుగుబాటు సందర్భంలో 7 గురు కార్మికులు చేసిన రక్తతర్పణం కేవలం తమ దేశంలో వుండే కార్మిక వర్గానికే కాక ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించాయని తెలిపారు. రోజుల తరబడి కార్మికుల శ్రమను దోచుకుంటున్న సమయంలో తాము మనుషులమేనని, మా శక్తికి కూడా పరిమితులుంటాయని హెచ్చరిస్తు, ఈ వెట్టిచాకిరీ మేం చేయలేమని పని ముట్లను పడేయడంతో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ స్ఫూర్తితో ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాడుతు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మికవర్గ పోరాట పటిమకు నిదర్శనమని అన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు వినోదం (రిక్రీయేషన్) వంటి ప్రధానమైన డిమాండ్లు ఈ పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులని తెలిపారు. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు ఏకమై కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతు కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్న ప్రస్తుత తరుణంలో ఈ మే డే సాక్షిగా కొత్త స్ఫూర్తిని రగిలించి ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.దీప్తి, ప్రవీణ్ కుమార్, ప్రకాశ్ రెడ్డి, ఫారుక్, స్రవంతి, ఎస్తేర్ రాణి, జుబేధా బేగం, రాధిక, మహబుబ్ అలీ, నసీర్, ఖాదర్, అనురాధ, స్వప్న, జ్యోతి, అలీం, రవి, బాలకుమార్, పురుషోత్తం, శ్రీధర్, సురేందర్, ప్రేమ్, అక్బరీబేగం, జ్ఞానేశ్వరి, రాణిబాయి,సునీత తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల ఏరియా ఆస్పత్రిలో మేడే వేడుకలు



జడ్చర్ల (ప్రశ్న న్యూస్) మేడే సందర్భంగా జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మెడికల్ కాంటాక్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి సురేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 భాగ్యలక్ష్మి , హెడ్ నర్స్ సుజాత, రాజ్యలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కృష్ణ , ఉమ్మడి జిల్లా కోశాధికారి భాస్కర్, ముఖ్య సలహాదారులు అరుణ్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, వేణు, నరసింహ, మెడికల్ ఎంప్లాయిస్ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వెంటనే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




మలక్ పేట్ (ప్రశ్న న్యూస్) మేడే సందర్భంగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలోమలక్ పేట్ లోని యంఎన్ ఏరియా ఆస్పత్రిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని, పీఆర్సీ, పెండింగ్ డి.ఏ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఫార్మసీ ఆఫీసర్ వీరేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొనగా తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, యం.ఎన్ ఏరియా ఆసుపత్రి బ్రాంచ్ ప్రెసిడెంట్. రాధ, సెక్రెటరీ. బాబు, ఫార్మసీ, నర్సింగ్, ల్యాబ్, ఐసిటీసీ, ఎక్స్ రే, సానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీ కాళహస్తి(ప్రశ్న న్యూస్) ఈరోజు ఏర్పేడు మండలం, మెర్లపాక ఎస్ సి కాలనీ నందు పేదలసేవలో కార్యక్రమం లో భాగంగా ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేసిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా ఏర్పేడు మండలం, మెర్లపాక ఎస్ సి కాలనీలో పర్యటించి స్వయంగా లబ్దిదారులకు పింఛన్లు అందజేసి వారి కుటుంబ యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా, లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కు లబ్ధిదారులు వివరించారు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు ఆశీస్సులతో. శీను బాబు ప్రేమతో.

# మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్.

మంథని ( ప్రశ్న న్యూస్) రామగిరి మండలంలోని ప్రజల హృదయాలు గెలుచుకున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు కుటుంబానికి విధేయుడుగా నిలిచినా మన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు. ప్రియతమ నాయకులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. జనం మెచ్చిన దుద్దిల్ల కుటుంబానికి నమ్మిన నాయకుడు! నిత్యం జనాల మధ్యలో ఉండే జనమే ఊపిరిగా బ్రతికే ప్రజానాయకుడు ప్రజలే ప్రాణంగా– అభివృద్ధి ధ్యేయంగా బ్రతికే నిస్వార్థ నాయకుడు అంటే నేనున్నా అని భరోసానిచ్చే నాయకుడు తిరుపతి యాదవ్ మీ నాయకత్వం, సేవాభావం, ప్రజల పట్ల మీ అంకితభావం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం. మీరు ఆరోగ్యంగా, ఆనందంగా, విజయాలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా శ్రీధర్ బాబు మన్ననలు పొందాలని ఆశిస్తున్నాము. మీ సేవలు మరింత ప్రజలకు



ఆదర్శంగా నిలవాలినీ హ్యాపీ బర్త్ డే తొట్ల తిరుపతి యాదవ్




ఇలాంటివి ఎన్నో జరుపుకోవాలని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉండాలని ప్రజలందరి ఆశీస్సులు మీకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము

# "మే డే"సంబరాల్లో ఏకమై కార్మిక లోకం: చాడ

- కార్మిక వర్గం పోరాట స్ఫూర్తితో హక్కులను సాధించుకోవాలి
- మే డే స్ఫూర్తితో కార్మిక లోకం తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.
- ఏఐటియుసి ఆధ్వర్యంలో డైమండ్ పాయింట్ నుంచి బోయిన్ పల్లి మార్కెట్ వరకు భారీ కార్మిక "మే డే" ర్యాలీ





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కార్మిక వర్గం 141 సంవత్సరాల క్రితం తమ ప్రాణాలను అర్పించి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసుకోవడం జరిగిందని ప్రస్తుత కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి 12 నుంచి 16 గంటల వరకు పని చేసుకోవచ్చు అనే పద్ధతుల్లో చట్టాలలో మార్పులు చేసి కార్మికుల శ్రమను దోచి యజమానులకు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని అందులో భాగంగానే కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ల రూపంలో తీసుకురావడం తీవ్ర అన్యాయమని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ వద్ద ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుండి బోయిన్ పల్లి మార్కెట్ వరకు భారీ కార్మిక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి, అనంతరం మార్కెట్ వద్ద ఉన్న జెండా ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రసంగించారు.బోయిన్‌పల్లి మార్కెట్‌లోని హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన చట్టబద్ధమైన హక్కులను కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం వహించకూడదని పేర్కొన్నారు.అసంఘటిత రంగంలో ఉన్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో పనిచేస్తున్న పదిహేను వందల మంది కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఈ సందర్భంగా ఆయనప్రస్తావించారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.చికాగో అమరవీరుల త్యాగాల ఫలితంగానే కార్మికులకు ఎనిమిది గంటల పనిదినం సిద్ధించిన విషయాన్ని గుర్తు చేశారు, అదే స్ఫూర్తితో నేటి కార్మిక వర్గం తమపై జరుగుతున్న దోపిడీని ఎదిరించాలని ఉద్ఘాటించారు.ఈ బహిరంగ సభకు అధ్యక్షత వహించిన ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ మే డే అనేది కార్మిక వర్గానికి పోరాట స్ఫూర్తి రోజని ఈ పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ల వలన కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు గాని సమ్మె చేసే హక్కు గాని ఉద్యోగ భద్రత గాని లేకుండా పోతున్నాయని వారు విమర్శించారు.కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి కనీస వేతనాలు పొందేందుకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు పోరాటాలు చేసి హక్కుల్ని సాధించుకోవాలని అందుకు ఏఐటీయూసీ అండదండగా ఉంటదని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ చైర్మన్
- ఆర్. ఆనంద్ బాబు,
- డి.బి. దేవేందర్ వైస్ చైర్మన్ పాల్గొని బోయిన్ పల్లి మార్కెట్ లో కార్మిక వర్గ హక్కుల కోసం తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వాళ్ళు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.వెంకటేష్ కంటోన్మెంట్ బోర్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎల్లయ్య బోయిన్‌పల్లి మార్కెట్ హమాలీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.గట్టయ్య యూనియన్ ప్రధాన కార్యదర్శి అమాలి కార్మికులు సమ్మయ్య ఐలయ్య రాజు లింగం శ్రీశైలం సదానంద్ తదితరులతో పాటు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హమాలీలు, కాంట్రాక్ట్ కార్మికులు, ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొని మే డే నినాదాలతో హోరెత్తించారు.

# జనసేన పార్టీ భవన నిర్మాణ కార్మికులకు అల్పాహార పంపిణీ



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికులకు అల్పాహార పంపిణీ చేయబడింది ఈ సందర్భంగా కొట్టేశారు ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల కష్టాలకు స్పందించే పార్టీ జనసేన పార్టీ అని,కార్మికులు సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైన భాగస్వాములు. అయితే, వారు తమ దైనందిన జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొంటూ ఉంటారు.చాలా మంది కార్మికులకు, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే వారికి, వారి శ్రమకు తగ్గట్టుగా వేతనాలు దక్కడం లేదు. కార్మికులు ఎదుర్కొంటున్న పేద వాడి కన్నీళ్లు తుడిచి పార్టీ జనసేన పార్టీ అని మాట్లాడుతూ 2020 సంవత్సరం లో ఇసుక లేక దాదాపు 32 మంది కార్మిక కూలీలు మరణిస్తే వారికి అండగా నిలిచింది పవన్ కళ్యాణ్ గారు మరియు జనసేనా పార్టీ అని పేద వాళ్లకు, కార్మికులకు ఎలాంటి కష్టాలు వచ్చినా జనసేన పార్టీ

# కార్మిక సంక్షేమమే సమాజ పురోగతి

- అన్ని రంగాల కార్మికులకు "మేడే" శుభాకాంక్షలు
- భాజపా కరీంనగర్ జిల్లా సీనియర్ నేత : అనుమల్ల చంద్రమౌళి



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు, కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి మేడే సందర్భంగా అన్ని రంగాల కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల శ్రమ ఎంతో కీలకమని, వారి హక్కులు, సంక్షేమం కోసం అందరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు

# ఐక్యంగా పోరాడాలి

- భీంగల్ మున్సిపల్ 9 వ వార్డు కౌన్సిలర్ : నీలం రవి
- మేడే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సన్మానం



భీంగల్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా, భీంగల్ పట్టణంలో శుక్రవారం మేడే సందర్భంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ నీలం రవి మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులకు శాలువాలు, పూలమాలలు వేసి, పాదరక్షలు, పండ్లు, టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నీలం రవి మాట్లాడుతూ, 1886లో కార్మిక నాయకుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా కార్మిక హక్కులు సాధించుకున్న రోజే మే 1 అని గుర్తుచేశారు. ఎనిమిది గంటల పని దినం, పనికి తగిన వేతనం, మెరుగైన పని పరిస్థితుల కోసం పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాల ఫలితమే మేడే అని తెలిపారు.ప్రస్తుతం దేశంలో కార్మిక వర్గం సాధించిన హక్కులను ప్రభుత్వాలు క్రమంగా హరించుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, పని గంటల పెంపు, సమ్మె హక్కుపై పరిమితులు విధించడం వంటి చర్యలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేయించటం వల్ల శ్రమ దోపిడీ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం తమ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పనికి తగిన వేతనం అందించాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టులను హత్య చేసిన వాళ్లను ఎన్కౌంటర్ చేయాలి: పాశం యాదగిరి

- జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వాలి: కె కోటేశ్వరరావు
- జర్నలిస్ట్ హత్యకు నిరసనగా హైదరాబాద్ ఆర్ట్స్ కాలేజీ వద్ద క్యాండిల్ ర్యాలీ
- అవినీతి అక్రమాలను బయట పెడుతున్న జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు, హత్యలు ఇదేనా
- అవినీతి అక్రమాలను ప్రశ్నించేది అడిగేది ఎవరు.? వాస్తవాలు రాయకుంటే అవినీతి అక్రమాలే రాజమేలుతాయి
- జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయింది, వెంటనే “జర్నలిస్టు ప్రొటెక్షన్ యాక్ట్” తీసుకురావాలి







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలుగు రాష్ట్రాలలో మరోసారి జర్నలిస్టుల భద్రత అంశం వేడెక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్యపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, కె. కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. సాయంత్రం వేళ ప్రారంభమైన ఈ ర్యాలీ భావోద్వేగభరితంగా సాగింది. చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని, “జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి”, “నిజం రాస్తే నరహత్యలా.?” వంటి నినాదాలతో పాల్గొన్నవారు న్యాయం కోరారు. హత్యకు గురైన జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ దేశంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన మీడియాపై దాడులు పెరుగుతున్నాయి. వాస్తవాలను వెలికితీసే జర్నలిస్టులు లక్ష్యంగా మారుతున్నారు. వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని మండిపడ్డారు. మరో ముఖ్య అతిథి కె. కోటేశ్వరరావు మాట్లాడుతూ నిజం రాసే వారికి బెదిరింపులు, అక్రమ కేసులు, చివరకు హత్యలు జరుగుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకర పరిణామని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, రాజకీయ నాయకులు మాఫియాలకు అండగా నిలవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.

అక్రమాలు, అవినీతి బయటపెట్టే జర్నలిస్టులను కనుమరుగు చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని దీనిని సమాజం సహించకూడదని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న గౌటి రామకృష్ణ, పలువురు యువ జర్నలిస్టులు, మాట్లాడుతూ తమకు భద్రతపై తీవ్ర ఆందోళన ఉందని వాస్తవాలు రాయలేని పరిస్థితిలు నెలకొన్నాయని తెలిపారు.

నిజం రాయాలా.? లేక ప్రాణాలు కాపాడుకోవాలా.? అనే పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, దాడులకు పాల్పడిన వారిపై వేగంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చివరగా మృతి చెందిన జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి కి నివాళులు అర్పిస్తూ ముగిసింది. అయినప్పటికీ, జర్నలిస్టుల భద్రతపై ఉన్న అనిశ్చితి మాత్రం ఇంకా తొలగలేదని స్పష్టమైంది. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు స్వేచ్ఛా, రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నిరసనకారులు హెచ్చరించారు.

# ఐఏఎస్ అధికారి పెరుపై అక్రమ దందా.?

**- ఫిర్యాదు ఇవ్వాలి , సెటిల్మెంట్ కోసం బెదిరించాలి**

**- వ్యవస్థకు చెదలు లాగా పట్టి పీడిస్తున్న వ్యక్తులు ఎవరు.?- పోలీసులకు ఫిర్యాదు చేసినా మారని తీరు.**




మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) నూతనంగా ఏర్పాటైన గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అందులో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ ఆఫీస్ లోనే మల్కాజిగిరి జోనల్ కమిషనర్ రావడంతో తమ బస్తీలు, కాలనీలు పూర్తిగా అభివృద్ధి చెందుతాయని ప్రజలు నమ్మ పలికారు కానీ ఐఏఎస్ అధికారి రాకతో అభివృద్ధి పరుగులు పెట్టకపోగా జోనల్ వ్యవస్థని దుర్వినియోగం చేస్తూ కొందరు వ్యక్తులు అక్రమ దందాకు తెరతీసారు. ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అనే భావంతో ఏర్పాటు చేయడం హర్షనీయం కానీ ప్రతి సోమవారం జరిగే ప్రజా పాలనలో అక్రమ కట్టడాలపై ఫిర్యాదులే ఎక్కువ. కొందరు వ్యక్తులు నాయకులుగా మరికొందరు వ్యక్తులు విలేకరులుగా చలామణి అవుతూ జోనల్ కార్యాలయం వద్ద అక్రమ దందా యదేచ్ఛగా సాగించడమే కాకుండా జోనల్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తామని చెబుతూ సామాన్య ప్రజల వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుసగుసలు వినపిస్తున్నాయి. రోడ్డు ఆక్రమించి నిర్మాణం చేపట్టడం, పార్కు స్థలాలు కబ్జాకి గురవడం , ప్రభుత్వ స్థలాలు కబ్జాకి గురవడం, నాలాలపై నిర్మాణాలు ఇలాంటి ఫిర్యాదులు కాకుండా కొందరు వ్యక్తులు విలేకరుల రూపంలో లేదా రాజకీయ నాయకులు రూపంలో సంబంధం లేని కట్టడంపై ఫిర్యాదు చేసి టౌన్ ప్లానింగ్ అధికారులపై ఒత్తిడి తెస్తూ సదరు బిల్డింగ్ యజమాని నుండి బెదిరించి డబ్బులు వసూలు చేయడం ఇప్పుడు మల్కాజిగిరి జోనల్ కార్యాలయం కేంద్రంగా నడుస్తోంది. అక్రమ కట్టడాలు అని చెబుతూ సదరు బిల్డింగ్ యజమానిని బెదిరించడం, లక్షలలో డబ్బులు డిమాండ్ చేయడం, డబ్బులు ఇవ్వని ఎడల ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం ఇది ఇప్పుడు సర్వసాధారణంగా మారిపోయింది. ఉన్నత చదువులు చదువుకుని ఐఏఎస్ అధికారి ప్రజలకు కష్టాలు తీర్చే విధంగా పనిచేస్తారు కానీ కొందరు రాజకీయ నాయకులు , విలేకర్ల ముసుగులో అధికారులను కూడా పక్కదారి పట్టిస్తూ వ్యవస్థను దుర్వినియోగం చేసే ముఠాలు ఇప్పుడు మల్కాజిగిరిలో వెలిసాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉదయం ఆఫీసు తెరవగానే డ్యూటీ కి వచ్చినట్లు జోనల్ కార్యాలయం ఎదుట దర్జాగా కూర్చోవడం ఇక్కడ ప్రత్యేకంగా మారింది దానితో పాటు జోనల్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తామంటూ ఇంటి నిర్మాణదారుల వద్ద లక్షలలో డబ్బులు దండుకోవడం ఇది మల్కాజిగిరిలో నడుస్తున్న ట్రెండ్. క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు సరిగ్గా పనిచేయడం లేదని వార్తలు రాయడమే కాకుండా లిఖితపూర్వకంగా జోనల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసి డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి అక్రమ దందాపై ఇప్పటికే కొందరు నిర్మాణదారులు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదులు కూడా చేసారు , కానీ పోలీసులకు ఫిర్యాదు అందిన వెంటనే సదరు వ్యక్తులు మధ్యవర్తులను రంగంలోకి దింపి కాళ్ళ వేళ్ళ పడుతూ ఫిర్యాదుదారుడుని ఫిర్యాదు వెనక్కి తీసుకునే విధంగా బ్రతిమలాడుకుంటారు.

ఇంత జరిగినా కూడా మళ్లీ ఇదే దందా అదేచ్ఛగా సాగిస్తున్నారు. ఈ అక్రమ దందా కి కేరాఫ్ అడ్రస్ గా జోనల్ కార్యాలయం నిలుస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల సంక్షేమం కొరకు పని చేయాల్సిన జోనల్ కార్యాలయం ఇప్పుడు కేవలం కొందరు వ్యక్తుల అక్రమ సంపాదనకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని దీనిని అరికట్టాలంటే జోనల్ కమిషనర్ తనకు వస్తున్న ఫిర్యాదులు ఎటువంటివి.? అసలు ప్రజలు పెరు చెప్పి ఫిర్యాదులు చేసేది ఎవరు.? అసలు అక్రమ నిర్మాణం జరగడానికి కారణమైన అధికారులను, సిబ్బందిని సస్పెండ్ చేయాలి అనే ప్రశ్నల పై ఆరా తీస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది అని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామాన్య ప్రజల కష్టాలు తీర్చాల్సిన జిహెచ్ఎంసి అధికారులు లంచాల కోసం తమ బ్రతుకులపై భారంగా మారకుండా చూడాల్సిన అవసరం జోనల్ కమిషనర్ పై ఉందని తమ సమస్య ఎవరికి ఎలా చెప్పాలో అర్థం కాక టౌన్ ప్లానింగ్ అధికారులకు, కొంతమంది ఎర్నలిస్ట్ లకు లక్షల రూపాయలు ముడుపులుగా సమర్పించుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాల్సిన విలేకరులు తమ కలంని దుర్వినియోగం చేస్తూ జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని తప్పుదారి పట్టిస్తూ భారీగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని నిర్మాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వసూళ్ల దందాకు రానున్న రోజుల్లో మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఎలా చెక్ పెడతారో.? అనే విషయం ఎదురు చూడాల్సి ఉంది.

## పెండింగ్ చలాన్ల పేరుతో మళ్లీ బండి జప్తు

**- హోం సెక్రటరీ, డీజీపీలకు హైకోర్టు నోటీసులు**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పెండింగ్ చలాన్లు ఉన్నాయనే నెపంతో వాహనాలను జప్తు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. న్యాయస్థానం గతంలో జారీ చేసిన స్పష్టమైన ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నందుకు గాను ఉన్నతాధికారులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. పెండింగ్ చలాన్లు ఉన్నంత మాత్రాన పోలీసులు వాహనాలను సీజ్ చేయకూడదని గతంలోనే హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే, ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పోలీసులు ఇంకా వాహనాలను జప్తు చేస్తున్నారని ఒక బాధితుడు హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. అధికారులు ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం రాష్ట్ర డీజీపీ, హోం శాఖ కార్యదర్శి, అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్ లకు నోటీసులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాహనాలను ఎందుకు సీజ్ చేస్తున్నారో తెలపాలని, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. అధికారుల వివరణను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణను జూన్ 19వ తేదీకి వాయిదా వేసింది. పెండింగ్ చలానాల విషయంలో పోలీసులు కేవలం చట్టపరంగా జరిమానా వసూలు చేయాలి తప్ప, వాహనాన్ని స్వాధీనం చేసుకునే హక్కు లేదని ఈ పరిణామం ద్వారా మరోసారి స్పష్టమైంది.

## అమరావతి రైతులకు కౌలు పెంపు, రుణమాఫీ

**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతికి రెండో విడత భూసమీకరణలో భూములిచ్చిన రైతులకు వార్షిక కౌలు పెంచేందుకు, రుణ మాఫీ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఇటీవల రైతులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్సిగ్నల్ ఇచ్చారు. తాజాగా రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకం-2025 నిబంధనల సవరణకు ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం జీవో నంబరు-118 (ఎంఏయూడీ) ప్రకారం గతంలో నిబంధనలు జారీ చేసింది.. ఇప్పుడు వాటిని సవరిస్తారు. ఏపీసీఆర్డీఏ అథారిటీ 60వ సమావేశంలో తీర్మానాన్ని పరిశీలించి, సవరణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.గతంలో మొదటి సంవత్సర వార్షిక కౌలు చెల్లింపు ఒక ఎకరం మెట్ట భూమికి రూ.30వేలు, జరీబు భూమికి రూ.50వేలుగా ఉంది. తాజా సవరణలో భాగంగా మొదటి సంవత్సరం మెట్ట భూమికి రూ.40వేలు, జరీబు భూమికి రూ.60వేలు రైతులకు చెల్లిస్తారు. నిబంధనలు అమల్లోకి రాక ముందు వ్యవసాయం చేస్తూ, పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్డీడ్ ఉన్న రైతులకు రుణాలపై కుటుంబానికి గరిష్ఠంగా రూ.లక్షా 50వేలు రుణమాఫీ చేస్తామన్నారు. తాజా సవరణ ప్రకారం.. పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్డీడ్ ఉన్న రైతులకు 2025 డిసెంబరు 2వ తేదీ కంటే ముందున్న రుణాలపై కుటుంబానికి గరిష్ఠంగా రూ.లక్షా50వేలు వ్యవసాయ రుణమాఫీ చేస్తారు. గతంలో భూమి యజమానికి కేటాయించాల్సిన ప్లాటు (ఉమ్మడి ఆస్తి విషయంలో) విడివిడిగా ప్లాటు కావాలా..లేక ఉమ్మడిగా ప్లాటు కావాలా అని తెలపాల్సి ఉండేది. తాజా సవరణ ప్రకారం ప్లాట్ల ప్రాధాన్యాన్ని ఫారమ్-5 ఒప్పందం తర్వాత విడిగా తెలిపే అవకాశం ఇచ్చారు.గత నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు తాడికొండ, పెదకూరపాడు నియోజకవర్గాలకు చెందిన 10 గ్రామాల రైతులతో సమావేశం అయ్యారు. రాజధాని కోసం రెండో విడత భూ సమీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించారు. ఈ మేరకు ఆ రోజు సమావేశంలో ఎకరానికి రూ. 40 వేల చొప్పున పదేళ్లపాటు కౌలు చెల్లిస్తామని, ఏడాదికి రూ. 3 వేలు చొప్పున కౌలు పెంచుతామని ప్రకటించారు. అంతేకాదు కుటుంబానికి రూ. 1.50 లక్షల మేర వ్యవసాయ రుణ మాఫీ చేస్తామని కూడా హామీ ఇచ్చారు. తాజాగా ఏపీ ప్రభుత్వం అవసరమైన ఉత్తర్వులు జారీ చేసింది.

## కవిత బిగినర్స్ మిస్టేక్స్ పేరులోనే తడబాటు

**- అసలు వ్యూహం ఎక్కడ తప్పింది?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజకీయాల్లో ఒక కొత్త పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే స్పష్టమైన అజెండా, అంతకంటే స్పష్టమైన పేరు ఉండాలి. కానీ, కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ విషయంలో మొదటి అడుగులోనే అయోమయం నెలకొంది. గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆవిష్కరణ కార్యక్రమాలు, సోషల్ మీడియా హంగామా చేసిన కవిత టీమ్, ఇప్పుడు అధికారికంగా తెలంగాణ రక్షణ సేన పేరును తెరపైకి తెచ్చింది. అసలు రాష్ట్ర సేన పేరు కోసం ఆమె దరఖాస్తు కూడా చేయలేదని వెల్లడికావడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.

### పేరు కోసం అడ్డదారి.. చివరకు తప్పని తిప్పలు

పాత టీఆర్ఎస్ సెంటిమెంట్ను క్యాష్ చేసుకోవాలనే ఉద్దేశంతోనే ౨=ా అనే సంక్షిప్త నామం వచ్చేలా రాష్ట్ర సేన పేరును కవిత ఎంచుకున్నారు. అయితే, బీఆర్ఎస్ నుండి వచ్చే తీవ్రమైన అభ్యంతరాలు, సాంకేతిక ఇబ్బందుల వల్ల ఆ పేరు దక్కదని ముందే గ్రహించి, సేఫ్ సైడ్గా రక్షణ సేన ను ప్రతిపాదించినట్లు కనిపిస్తోంది. కానీ, ప్రచారానికి ఒక పేరు, దరఖాస్తుకు మరో పేరు వాడటం ఆమె పార్టీ విశ్వసనీయతను దెబ్బతీసేలా ఉంది.

### సోషల్ మీడియా హంగామా.. క్షేత్రస్థాయిలో కన్ఫ్యూజన్

పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలను రాష్ట్ర సేన పేరుతోనే ప్రారంభించి, లోగోలు, జెండాలు కూడా అదే పేరుతో ఆవిష్కరించారు. ఇప్పుడు తీరా ఈసీ నుండి రక్షణ సేన పేరుతో పబ్లిక్ నోటీసు వచ్చేసరికి, కనీసం వివరణ ఇచ్చే ప్రయత్నం కూడా కవిత టీమ్ చేయలేదు. ఈ స్థాయిలో తడబాటు ఉంటే ప్రజలు పార్టీని ఎంతవరకు సీరియస్గా తీసుకుంటారనే చర్చ మొదలైంది. రాజకీయం అంటే కేవలం ఈవెంట్ మేనేజ్మెంట్ కాదని, ప్రతి అడుగులోనూ పారదర్శకత ఉండాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### ఈసీ గుర్తింపు రాలేదు.. అప్పుడే సంబరాలా?

మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, కవిత పార్టీకి ఎన్నికల కమిషన్ ఇంకా అధికారిక గుర్తింపు ఇవ్వలేదు. కేవలం పేరు నమోదు కోసం అప్లికేషన్ పెట్టుకుంటే, అభ్యంతరాల స్వీకరణ కోసం ఈసీ నోటీసు ఇచ్చింది. ఇది ఒక ప్రాథమిక దశ మాత్రమే. కానీ, కవిత టీమ్ మాత్రం అప్పుడే ఈసీ ఆమోదం తెలిపేసిందని, తమదే అసలైన టీఆర్ఎస్ అని ప్రచారం చేసుకోవడం వారి అత్యుత్సాహానికి నిదర్శనం. అభ్యంతరాల స్వీకరణ తర్వాతే ఫైనల్ రిజిస్ట్రేషన్ జరుగుతుందనే కనీస అవగాహన లేకుండా ప్రకటనలు చేయడం ఆమెను రాజకీయంగా డిఫెన్స్లో పడేసింది.

### కవిత ఎందుకింత కంగారు పడుతున్నారు?

పార్టీ పేరు విషయంలో ఇంత భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు, కనీసం తన అనుచరులకు లేదా ప్రజలకు క్లారిటీ ఇవ్వకుండా కవిత ఎందుకు దాగుడుమూతలు ఆడుతున్నారనేది మిస్టరీగా మారింది. అబద్ధపు ప్రచారంతో సెంటిమెంట్ను రగిల్చవచ్చని భావిస్తే అది వికటించే అవకాశం ఉంది. రాష్ట్ర సేన కాకపోయినా రక్షణ సేన అయినా టీఆర్ఎస్ వస్తుంది కదా అనే భావనలో ఉన్నారు. ఏదైనా కొత్త వ్యవస్థను ప్రారంభించేటప్పుడు పునాదులు బలంగా ఉండాలి. కానీ, కవిత పార్టీ ప్రారంభం నుండే అస్థిరమైన ప్రకటనలు, పేరు మార్పులు, సాంకేతిక లోపాలతో సాగుతోంది. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రజల నుండి ఆశించిన మద్దతు లభించడం కష్టమే. రాజకీయాల్లో బిగినర్స్ మిస్టేక్స్ సహజమే అయినా, పార్టీ పేరు వంటి అత్యంత ప్రాథమిక విషయంలోనే ఇన్ని తడబాట్లు రావడం కవిత రాజకీయ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588